ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

Entered

జులై 16, 2006

వేలూరు సిపాయిల తిరుగుబాటు

ద్విశత వార్షికోత్సవం

హ్యాపీ బర్త్‌డే

(16.7.2006 నుంచి 22.7.2006వరకు)

నైమిష
7సం॥, జులై-17
సునిత-భాస్కరరెడ్డి
బడంగ్‌పేట్-హైదరాబాద్

సంకీర్తన
1సం॥, జులై-17
లత-లక్ష్మీనారాయణ
బాలానగర్-హైదరాబాద్

రోహిత్‌కుమార్
జులై-18
ప్రత్యూష-వరప్రసాద్‌రెడ్డి
బేతంచెర్ల-కర్నూలు

ప్రైజీ
3సం॥, జులై-18
సుధారాణి-అరుణ్
విస్సన్నపేట-కృష్ణా

టి. రమ్యశ్రీ
1సం॥, జులై-16
రాజేశ్వరి-చంద్రశేఖర్
కొయ్యలగూడెం-నల్లగొండ



డి. వినయ్
2సం॥, జులై-19
ఉమామహేశ్వరి-రాంబాబు
రాజమండ్రి-తూ॥గో॥

ఎ. హర్షిత
2సం॥, జులై-19
శ్యామల-వీర్రాజు
సామర్లకోట-తూ॥గో॥

కె. ప్రకాశ్(చిన్ను)
2సం॥, జులై-2004
రాణి-నాగేశ్వరరావు
విజయవాడ

పి. విఘ్నేశ్వర్
1సం॥, జులై-2005
సునిత-యాదగిరి
దేవలమ్మనాగారం-నల్లగొండ

వి. హర్షవర్ధన్
2సం॥, జులై-18
స్వాతికరుణ-రామమోహన్
ఉప్పులూరు-కృష్ణా

వెంకటలక్ష్మి
5సం॥, జులై-18
హరికుమారి-మావో
గొల్లనపల్లి-కృష్ణా

ఆర్. లక్ష్మీగాయత్రి
2సం॥, జులై-21
సువర్ణ-శ్రీనివాసరావు
సీతాపురం-ప్రకాశం

ఆర్. శ్రీవల్లి
1సం॥, జులై-2005
కల్పన-శ్రీకాంత్
న్యూమెట్టుగూడ-సికింద్రాబాద్

పి.హేమంత్‌కుమార్
1సం॥, జులై-2005
గౌరి-తేజేశ్వరరావు
పైడిపేట-శ్రీకాకుళం

బి. సౌమ్య
కల్పన-శ్రీనివాస్
బిక్కనూర్ స్టేషన్-నిజామాబాద్

ఆదర్శాలు కొరవడ్డాయి

నేడు సమాజంలో నైతిక విలువల్లో చాలా మార్పు వచ్చింది. పదవులు, డబ్బు సంపాదన ధ్యేయంగా మారింది. వీటిని ఎలాగైనా పొందాలనే దృక్పథం పెరుగుతోంది. దీనికి కారణం వ్యక్తులు కాదు. సమాజంలో వచ్చిన మార్పు. 21వ శతాబ్దం యువత చాలా తెలివైంది. అన్ని విషయాలపై అవగాహన ఉంది. మా రోజుల్లో మాకు తెలిసింది స్వాతంత్ర్య పోరాటం ఒక్కటే. వీరికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావడానికి కృషి చేస్తున్నారు. అంతే కాక తాము కొనసాగుతున్న వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. మెయిన్ స్ట్రీమ్ రాజకీయ పార్టీల్లో ఆదర్శాలు కొరవడ్డాయి. పదవులకే ఎక్కువ విలువిస్తున్నారు. కొన్ని ఎన్‌జిఓ సంస్థలు, కొందరు గాంధేయవాదులు, వామపక్షవాదులు మాత్రమే నైతిక విలువలకు కట్టుబడి ఉన్నారు. ముఖ్యంగా వామపక్షాల్లో వ్యక్తి గతంగా కాకుండా పార్టీ సిద్ధాంతాలను నమ్ముతున్నారు. ప్రస్తుతం రాజకీయ వ్యవస్థలోనే సంస్కరణలు తీసుకురావాలి.

మన అతిథి గురించి...

పేరు	:	చెన్నమనేని హనుమంతరావు
పుట్టింది	:	మార్పాక గ్రామం, కరీంనగర్ జిల్లా
స్వస్థలం	:	15 మే 1929
విద్య	:	అర్థశాస్త్రంలో పిహెచ్‌డి
వృత్తి	:	ఛైర్మన్, సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్
ఆదర్శం	:	సిద్ధాంతాలు
ఆశయం	:	సమాజంలో సమఅభివృద్ధి
మరచిపోలేని సంఘటనలు	:	ఉద్యమం నుంచి వైదొలగాలని 1946లో నిజాం ప్రభుత్వం నా 9వ తరగతి ఫలితాలను నిలిపివేయడం. పిహెచ్‌డి ఫెలోషిప్ కోసం 1957లో ఢిల్లీకి వెళ్లడం పరిశోధన నిమిత్తం 1966లో చికాగో యూనివర్శిటీకి వెళ్లడం.

జీవితాన్ని ప్రభావితం చేసిన వ్యక్తులు, పుస్తకాలు :- ప్రొఫెసర్ వికెఆర్‌వి రావు, ప్రొఫెసర్ ఎంఎం కుస్రో. 1957 వరకు కమ్యూనిస్టు సిద్ధాంత గ్రంథాలు, పార్టీ నిర్మాణం (చంద్ర రాజేశ్వర్‌రావు), మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలి, 1957 తరువాత ఆర్థిక శాస్త్ర గ్రంథాలు.

ఈ సంచికలో..

టపా	...	2
టర్నింగ్ పాయింట్	...	4
సలహాలు	...	5
ఇంటి సంగతులు	...	6
క్యాంపస్ ఛాట్	...	10
సినిమా కబుర్లు	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
మనమూ మన నమ్మకాలు	...	20

ఇంకా...

ఇలా వుందామా... 7
పెళ్ళి

సీరియల్ 8
తెలుగుగడ్డ

కథ 18
ది ఇంటర్వ్యూ

ఆరోగ్యం	...	17
అవీ... ఇవీ...	...	21
మనసా... తెలుసా	...	22
విజ్ఞాన వీచిక	...	23
కొత్త పుస్తకాలు	...	24

చక్కని సంగీతం

జులై రెండవ తేదీ వెలువడిన 'స్నేహ' సంచికలో అట్టమీది కథ 'మనసున మల్లెలు కురిపించే చిత్రగీతాలు' సంగీతాన్ని గురించి చక్కగా వివరించింది. సాహిత్యం బాగుండాలి. దానికి చక్కని సంగీతం జోడవ్వాలి. అప్పుడే ఆపాట నాలుగు కాలాలపాటు నిలిచిపోతుంది. పాత కొత్త పాటల కలయికగా అందించిన కవర్‌స్టోరీ ఆసాంతం చదివించింది.

వి.సరిత, కడప.



కౌన్సిలింగ్ ద్వారా

ఆరోగ్యం శీర్షికలో 'ఒప్పించడం ముఖ్యం' మంచి స్ఫూర్తినిచ్చింది. చనిపోయిన వ్యక్తికి సంబంధించిన అవయవాలు దానం చేయడానికి కొందరు కుటుంబీకులు అంగీకరించరు. ఈ దానం ఫలితంగా మరోవ్యక్తి బతికే అవకాశముంటుంది. ఈ విషయం వారిని కదిలించలేదు కాబోలు... కౌన్సిలింగు తర్వాత కొందరు అంగీకరిస్తారు. మరికొందరు ససేమిరా అంటారు. అందుకే ప్రతిఒక్కరికీ అవయవదానం గురించి తెలిసేలా చేయాలి.

నివేదిత, ప్రొద్దుటూరు, కడప.

ఎందుకు చెయ్యకూడదు?

ఈ వారం కథ ఎందుకు చెయ్యకూడదు చాలా బాగుంది. అమ్మాయిలు ఏ పనైనా చేయగలరు అని చాటి చెప్పిన వైనం ఆనందపరిచింది. కవర్‌స్టోరీ పాత పాటలను గుర్తుతెచ్చింది. అట్టచివరి కథ బాగుంది. 'ఆరోగ్యం' శీర్షికలో 'ఒప్పించడం అవసరం'ద్వారా అవయవదాన ప్రాముఖ్యతను గురించి చక్కగా వివరించారు.

కేశవ్, తిరుపతి, చిత్తూరు

దారుణం

'మనమూ మన నమ్మకాలు' శీర్షికలో 'బొట్టు' ఆసక్తికరంగా చదివించింది. బొట్టు పెట్టడానికి నిరాకరించిన లింగయ్యను వారు చంపడానికీ వెనుకాడలేదు. ఇది చాలా దారుణం. ఇలాంటి మూఢనమ్మకాల ప్రవాహంలో కొట్టుమిట్టాడుతున్న వారికి తామేం చేస్తున్నామో అన్న స్పృహ ఉండదేమో. ప్రజలల్లో ఇటువంటి నమ్మకాలను పోగొట్టడం చాలా అవసరం.

నీరజ, గుడివాడ.

అభివృద్ధి

'మనసాతెలుసా' చాలా ఉపయోగకరంగా ఉంది. దీన్ని చదివి మేం మా పర్సనాలిటీని అభివృద్ధి చేసుకోగలుగుతున్నాం. 'అవీ...ఇవీ' శీర్షికలో 'ఒరే తమ్ముడూ' కవిత కంటతడి పెట్టించింది. పుస్తక పరిచయం ద్వారా కొత్త కొత్త పుస్తకాలను పరిచయం చేస్తున్నారు. రుచిలో అందించే వంటకాలు బాగున్నాయి.

లక్ష్మి, బాలాజీ కాలని, తిరుపతి.

మానసిక సమస్యలకు...

'మనసా తెలుసా' శీర్షికలో ఉచితంగా మానసిక పరమైన వత్తిళ్లకు సలహాలిస్తున్నారు. చాలా బాగుంది. దీని వల్ల టీనేజీ పిల్లలు చాలా వరకూ తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశముంది. న్యాయసలహాలు శీర్షికన ఇస్తున్న సలహాలు చాలా మందికి ఉపయోగకరంగా ఉంటున్నాయి.

కె. సాహితి, కర్నూలు.

అభిరుచి

'రుచి'లో మీరందిస్తున్న వంటలన్నీ బాగుంటున్నాయి. 'కలంస్నేహం' ద్వారా ఉత్తరాలు రాసే అభిరుచిని ప్రోత్సహిస్తున్నారు. 'కవర్ పేజీ' చాలా బాగుంది. 'హాపీ బర్త్‌డే' శీర్షిక ద్వారా పిల్లలకు ఉచితంగా పుట్టినరోజు శుభాకాంక్షలందిస్తున్నందుకు కృతజ్ఞతలు.

శిరీష, తెనాలి.

జోక్స్

ప్రతి వారం స్నేహలో జోక్స్, కార్టూన్స్ సందర్భోచితంగా పెడుతున్నారు. బాగున్నాయి. మరిన్ని పెంచగలరు. టీబ్రేక్ శీర్షిక బాగుంది కంటిన్యూ చేయగలరు.

మధు, హైదరాబాద్.

మరిన్ని...

ప్రతి వారమూ స్నేహలో ప్రచురిస్తున్న కార్టూన్లు, జోక్సు మమ్మల్ని నవ్విస్తున్నాయి. నేను పుస్తకం తెరవగానే మొదట చదివేది జోక్సే. ఇంకా ఎక్కువ కార్టూన్లు ప్రచురించాలని కోరుతున్నాను.

రాజీవ్, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే



లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	
రూ.130/-	రూ.170/-	రూ.210/-	రూ.510/-

రూ.150/-కే

ఇవన్నీ!

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్చుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్క సీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

-కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు. ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/-లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

3729

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

టర్నింగ్ పాయింట్

రుక్మిణి

విస్ఫోటం నుండే శాంతి సత్కారాలు

ప్రపంచంలో వైద్య, సాహిత్య రంగాలలోబాటు ప్రపంచ శాంతికి బాటలు వేసేవారికి నోబుల్ బహుమతిని ప్రదానం చేస్తారు. ఇది పరిశోధకులకు ఉత్సాహం, ప్రేరణ కలిగించే అంశాలు. ప్రపంచంలోకెల్లా ప్రసిద్ధమైన ఈ అవార్డు కారకుడైన నోబుల్ పూర్తిపేరు ఆల్ఫ్రెడ్ బెర్నార్డ్ నోబుల్. ఈయన 1833 అక్టోబరు 21వ తేదీన ఇటలీలో జన్మించాడు. ఆల్ఫ్రెడ్‌కు ముగ్గురు సోదరులు. పదహారేళ్లవరకూ ప్రైవేటుగా విద్యనభ్యసించాడు. ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మనీ, రష్యన్, స్వీడిష్ భాషలు నేర్చుకున్నాడు. రసాయనిక శాస్త్రంలో దిట్టగా పేరు సంపాదించాడు. పారిస్‌లో ఒక సంవత్సరం రసాయనిక శాస్త్రం చదివాడు. తర్వాత తండ్రి నిర్వహిస్తున్న ఫ్యాక్టరీలో చేరాడు. అది కాస్తా దివాళా తీసింది. స్వీడన్‌కు తిరిగొచ్చాడు. నైట్రోగ్లిసరిన్‌ను ద్రవరూపంలో తయారుచేయడానికి ప్రయోగాలు చేశాడు. ఈ దశలో 1864లో పేలుడు సంభవించింది. సోదరుడు, నలుగురు కార్మికులు బలయ్యారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ప్రభుత్వం నిరాకరించింది. 'పిచ్చి సైంటిస్టు' అని అందరూ గేలి చేసేవారు. ఈ పరిణామం నోబుల్ జీవితాన్నే మలుపు తిప్పింది. నైట్రోగ్లిసరిన్ పేలుడు తీవ్రతను తగ్గించడానికి పరిశోధనలు చేశాడు. 'సెల్యులోజు'వంటి పదార్థాన్ని దానికి పూయడంవల్ల దాన్లోని తేమశాతం తగ్గుతుందనీ, తద్వారా ప్రమాదాలు నివారించొచ్చనీ కనిపెట్టాడు. దాంతో 'డిటోనేటరు' తయారైంది. దీనికి 1867లో బ్రిటన్‌లోనూ, 1868లో అమెరికాలోనూ పేటెంటు దొరికింది. తర్వాత మరింత శక్తివంతమైన ప్రేలుడు సృష్టించే 'జిలటిన్' తయారుచేశాడు. ఇది 1876లో పేటెంటు పొందింది. ఒక దశాబ్దం తర్వాత 'బాలిస్టైంటు'ను తయారుచేశాడు. దీనివల్ల పొగ ఉత్పత్తికాదు. నోబుల్ ఆశావాది. మృదుస్వభావి. ఈ పదార్థాలవల్ల ప్రపంచానికి విపత్తు వచ్చిపడుతుందేమోనని మథనపడేవాడు. సాహిత్యమంటే మక్కువ. యౌవనంలో కొంత కవిత్వాన్ని సృష్టించాడు. స్వతహాగా ఆయనది ఆహ్లాదరకరమైన స్వభావం. కలల జీవి. సామాజిక విజయాలేమీ లేవు. నాస్తికుడు. అతడి భావనలో భగవంతుడునేవాడు చాలా క్రూరుడు. న్యాయబద్ధత లేని లోకపరిపాలకుడు. యుద్ధాలు, మత కల్లోలాలు దేవునివల్లే సంభవిస్తున్నాయని అతని భావన.

అతని 'యౌవన దశ' గురించి ఎలాంటి సమాచారమూ లేదు. అతని జీవితంలో బెర్త వాన్ సట్నర్ అనే యువతి పేరు కనిపిస్తుంది. బెర్తా అపూర్వమైన అందగత్తె! ఆవిడ నోబుల్ ఆంతరంగిక కార్యదర్శి. అంతకన్నా ఎక్కువా కాదు. తక్కువా కాదు.



అపారమైన కీర్తిసంపదలున్నా జీవితాన్ని ఏమాత్రమూ సంతోషంగా గడపలేకపోయాడు నోబుల్. తన చివరి దినాలను ఫ్రెంచి పరివారం మధ్యనే గడిపాడు. 'ఒక ఆత్మీయుడు గానీ, బంధువుగానీ దయతో చేతినందించి మృదువుగా, నిజాయితీగా కాసిని ఓదార్పు మాటలు చెప్పే దశకూడా కరువాయె' అని అతనంటుండే వాడు.

నోబుల్ పరోపకారి. తన అపారమైన సంపదను 1895, నవంబరు నెలలో noble stiftlesenలో పెట్టాడు. ఆ మూలధనంపై వచ్చే ఆదాయాన్ని భౌతిక, రసాయనిక, వైద్య, సాహిత్యాలలో శాస్త్రవేత్తల స్వీయ పరిశోధనలకూ, కృషికీ గాను నోబుల్ బహుమతులను ప్రకటించాడు. ఈ జాబితాలో ఆర్థిక శాస్త్రాన్నీ చేర్చింది స్వీడన్ జాతీయ బ్యాంకు.

'శాంతి' రంగానికి బహుమతిని కేటాయించడం వెనుక సాహితీ వికాస ప్రభావముంది. ఆస్ట్రియా రచయిత్రి బెర్తా-వాన్-సట్నర్ ప్రభావమూ అతనిపై ఉంది. 1876లో తనకు వ్యక్తిగత కార్యదర్శి కావాలని పేపర్లో ప్రకటనివ్వగా దానికావిడ దరఖాస్తు చేసింది. తిరిగి పారిస్‌లో 1887లో ఆవిడను కలిశాడు. అప్పుడావిడ అంతర్జాతీయ శాంతి ప్రచార కార్యకర్తగా ఉండేవారు. రచనలు చేస్తుండేవారు. దాంతో నోబుల్ బహుమతి, శాంతిపట్ల నిబద్ధతా ఆల్ఫ్రెడ్‌కు ఏర్పడ్డాయి. అయితే 'బహుమతి'కి ఎవరిని ఎంపిక చేయాలి, దానికిగానూ నార్వే పార్లమెంటుకు ఈ 'పీస్ ప్రైజ్ కమిటీ'ని ఏర్పాటుచేసే అధికారం ఎందుకిచ్చాడో అర్థంకాదు. దానికి తన మాతృదేశం స్వీడన్ ఉంది గదా! 'అట్లా చేయడంవల్ల ఆ రోజుల్లో స్వీడన్- నార్వేలకు మధ్యగల ఉద్రిక్తలను తగ్గించడానికే' అని కొందరి వాదన.

ఈ బహుమతిని ఆ రంగంలోనే ముగ్గురికి మించకుండా సమానంగా పంచవచ్చు. ఈ బహుమతిని 1985లో నిర్ణయించింది18,00,000 స్విడిష్ క్రోనర్లు! చాలా పెద్ద మొత్తం. దీంతోబాటే ఒక స్వర్ణఫలకం డిప్లొమా (అర్హత పత్రం) అందజేస్తారు. ఈ బహుమతిని పుచ్చుకున్నవాళ్లు ఆరునెలలకాలంలో తమ అంశంపై బహిరంగ సభలో ఉపన్యసించాల్సి ఉంటుంది. అధికారికంగా ఈ బహుమతి ప్రధానోత్సవం ప్రతి ఏటా నోబుల్ వర్ధంతి అయిన డిసెంబరు 10న నిర్వహిస్తారు.

ఈ బహుమతి ఎంపిక విధానం కొన్నిసార్లు వివాదాలకు దారితీసింది. ఎంపికైనవారు తమ బహుమతిని తిరస్కరించిన సందర్భాలున్నాయి. ఫ్రెంచి రచయిత జీన్- పాల్ సార్త్ర్ తిరస్కరిస్తూ- 'తన వ్యక్తిగత నమ్మకాలకూ దీనికీ పొంతన లేదని' ప్రకటించాడు.

వియత్నాం నాయకుడు లీ-డుక్-థో దీన్ని తిరస్కరిస్తూ "ఈ శాంతి బహుమానం నాకూ, అమెరికా రాయబారి (మాజీ) హెన్రీ కీసింజర్‌కూ ఇవ్వడంద్వారా ఇద్దర్నీ ఒకే గాటిన కట్టేశారు. విషాదమేమిటంటే కేసింజర్ పరోక్షంగా మిలియన్లకొద్దీ వియత్నాం పౌరులను చంపడానికి కారకుడు కాబట్టి!" అని చెప్పేశాడు.

అయినా ఈ బహుమతులు శాస్త్రవైజ్ఞానిక రంగాల పరిశోధనలనూ, సాహిత్యాన్నీ ప్రభావితం చేశాయి. అందుకే వీటి ప్రకటనకై ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తారు. *

బ్రెడ్‌విన్నర్ స్కీమ్ తీసేశారట...

మా నాన్నగారు రోడ్డు రవాణా సంస్థలో గత 15 సంవత్సరాలుగా కండక్టర్‌గా పనిచేశారు. పక్షవాతం వచ్చింది. చనిపోయారు. ఇంకా పన్నెండు సంవత్సరాల సర్వీసుంది. ఆర్టీసీలో పనిచేసే కార్మికుడు సర్వీసు మిగిలుండగా చనిపోతే అతడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగమివ్వాలి అనే ఒక నియమముంది. ఆ ఉద్యోగం నాకు ఇస్తారని అధికారులు చెప్పారు. మా నాన్నగారు చనిపోయి మూడు సంవత్సరాలు పూర్తయింది. ఇంత వరకు నాకు ఉద్యోగమివ్వలేదు. అధికారులనడిగితే ఉద్యోగాలే లేవనీ, బ్రెడ్ విన్నర్ స్కీమును తీసివేశామనీ చెప్పారు.

ప్రస్తుతం మేం చాలా అప్పుల్లో ఉన్నాం. ఆర్థికపరిస్థితి బాగాలేదు. కోర్టులో కేసువేస్తే ఉద్యోగమొస్తుందని ఎవరో చెబితే విన్నాను. కేసు ఎక్కడ వేయాలి? జిల్లా కోర్టులో వేయాలా? లేక హైకోర్టులో వేయాలా? దీని వల్ల మాకేమైనా ఇబ్బందులెదురౌతాయా?

విప్పర్తి శ్యామప్రసాద్, తాడేపల్లి గూడెం, పశ్చిమగోదావరి

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది

మీ వయసెంతో చెప్పలేదు. మీరు మైనరా? మేజరా? మైనరైతే, నెలనెలా మెయింటెనెన్సు పొందొచ్చు. మేజరైతే, దావా వేయవచ్చు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా డబ్బు అవసరం చూపిస్తూ, మీ అమ్మగారు కూడా కేసు వేయవచ్చు. ఆ కేసులోనే (సివిల్ మెయింటెనెన్స్) దావా వేయండి. మీ నాన్నగారికి వచ్చే డబ్బుల్ని జడ్జిమెంట్‌కన్నా ముందే అటాచ్‌మెంట్ చేపించవచ్చు.



ఇంటి సంగతులు

మన ప్రతిబింబాలు - పిల్లలు

ఇంద్రగంటి జానకీబాల

కమలకు పిల్లలంటే ఇష్టం. పసిపిల్లలను ఎత్తుకుంటుంది. ముద్దుచేస్తుంది. బుడిబుడి అడుగులేసే పిల్లలతో కబుర్లాడుతుంది. వారికి కథలు చెబుతుంది. వాళ్లకు పరుగు పందాలు పెడ్తుంది. బడికెళ్లే పిల్లలనుపిలిచి మాట్లాడుతుంది. వాళ్ల పాఠాల గురించి, టీచర్ల గురించి ప్రత్యేకంగా కబుర్లు చెబుతుంది. ఇది కమలకు చిన్నప్పటినుంచీ ఉన్న గుణం. 'పిల్లలకోడి ఎక్కడికి పోయిందో చూడండి' అనీ, 'నలుగురు చిన్న పిల్లలు ఎక్కడుంటే అక్కడే ఉంటుంది కమల' అని అందరూ ఎన్నోసార్లు గేలిచేస్తుండేవారు.



కమలకు పెళ్లయింది. ఆమె భర్త రాజశేఖరం. వారింట్లో అతడొక్కడే సంతానం. అంతా నిశ్శబ్దం. అత్తారింట్లో అడుగుపెట్టాక ఆమెకు పిచ్చెత్తినట్టుగా అనిపించేది.

కమలకు ముగ్గురక్కలు. పుట్టింట్లో ఎప్పుడూ పిల్లలు కనిపిస్తూ ఉండేవారు. పెళ్లితర్వాత ఒక్కసారిగా సీనుమారినట్ల యింది. అత్తగారు ఇల్లు శుభ్రంగా సర్ది పెడతారు. ఎక్కడి వస్తువక్కడే ఉండాలి. కాస్త అటూఇటూ అయినా ఊరుకునే పరిస్థితి లేదు. మామగారేవో పుస్తకాలు చదువుకుంటూ నిశ్శబ్దంగా ఉండేవారు. రాజశేఖరం ఉన్నంతసేపూ ఏవో జోక్కు వేస్తూ, కథలు చెప్తూ ప్రతి సంఘటననూ వర్ణించి చెబుతూ హుషారుగా ఉంటాడు. అతనటువెళ్లగానే కరెంటుపోయిన ఇల్లులా తయారయ్యేది వాతావరణం.

కమలకు పెళ్లయి అయిదేళ్లు దాటింది. పిల్లలు పుట్టలేదు. ఆ విషయంలో అందరికంటే ఎక్కువ బాధపడి బెంగపెట్టేసుకున్నది కమలే.

"ఇప్పుడేం పుట్టి మునిగింది. వాళ్లే పుడతారు. ఇద్దరూ నాలుగుచోట్లు చూపిసిరండి" అంది అత్తగారు.

అదేవిధంగా రాజశేఖరానికి శలవు దొరికినప్పుడల్లా తిరుగుతూనే ఉన్నారు. అయినా కమల మనసులో ఏర్పడిన బెంగతీరటంలేదు. డాక్టరు దగ్గరికెళ్లి ఇద్దరూ పరీక్షలు చేయించుకున్నారు. ప్రత్యేకించి లోపమేమీలేదనీ, ఆలస్యంగా పిల్లలు పుడతారనీ తేల్చిచెప్పారు.

అత్తగారు కోడలి మనసులో బెంగ అర్థం చేసుకుంది. పిల్లలను చేరదీయడమంటే గిట్టదు. అయినా ఊరుకునేది. అప్పుడే రాజశేఖరానికి మద్రాసు బదిలీ అయింది. ఒక అపార్టుమెంటులో మూడు బెడ్‌రూముల ఫ్లాటు తీసుకున్నాడు. అంతా తరలివెళ్లారు. వాతావరణం మారేసరికి కమలకు ఎక్కడలేని ఉత్సాహమొచ్చింది. వాతావరణం మారడంవల్ల శరీర పరిస్థితీ మారొచ్చు అంటూ అత్తగారూ వత్తాసు పలికింది. కమలకా పరిసరాలు బాగా నచ్చాయి. మధ్యాహ్నం మూడు గంటలకు బాల్కనీలో నిలబడితే రకరకాల రంగుల్లో యూనిఫామ్‌లు వేసుకుని ఇళ్లకొస్తూ కనిపిస్తారు పిల్లలు. ఆ దృశ్యం ఎంతో బాగుండేదామెకు. అపార్టుమెంటు మధ్యలో పెద్ద ఆటస్థలం ఉండేది. సాయంత్రం ఆరుగంటల నుంచీ పిల్లలెన్నో ఆటలు ఆడుతూ, కేరింతలు కొట్టేవారు. చీకటిపడేవరకూ అదే ముచ్చట. కమలకెంతో ఆనందంగా ఉంది. లేడీ డాక్టరు ఆమె గర్భవతి అని నిర్ధారించింది.

ఒకరోజు రెండో అంతస్థులో ఉండే కీర్తి అనే పాప కమలను చూసి 'హాయ్ ఆంటీ' అంది. కమల ఆనందపడిపోయి 'హలో' అని నవ్వింది. పాపను చూసి మురిసిపోయి 'మా ఇంటికిరా' అంది ఇంగ్లీషులో కమల. పిల్ల ఎంత ముద్దుగా ఉందో. అందంగా కట్‌చేసిన బాబ్, కుచ్చుకుచ్చులగౌను, కాళ్లకు స్లిప్పర్లు.. కళ్లు తిప్పుకుంటూ కమలతో సంభాషణలోకి దిగింది. ఇంతాచేసి దాని వయసు అయిదారేళ్లుండొచ్చు.

ఒకసారి ఇల్లంతా తిరిగొచ్చి "మీ ఇంట్లో ముసలాళ్లున్నారా? మా ఇంట్లోనూ ఉంది మా బామ్మ. అబ్బ... ఒకటే సణుగుడు" అంది తలమీద నెమ్మదిగా కొట్టుకుంటూ.

"మీ ఫ్రిజ్‌ది డబుల్‌డోర్ కదూ. మాది సింగిలే– డాడీతో మమ్మీ ఎప్పుడూ అంటుంది మార్చేయాలని"

"అరె – మీ టీవీ స్క్రీన్ చాలా పెద్దదే. మాది చిన్నది"

"మీ కూలర్ హాల్లో పెట్టారే... బెడ్‌రూంలో పెట్టుకోలేదా?"

"మాది టూబెడ్ రూం ఫ్లాట్. మీది చక్కగా మూడు. నేను మా బామ్మ రూంలోనే కూర్చుని చదువుకోవాలి"

"మమ్మీ, బామ్మా డిష్యూం డిష్యూం చేస్తుంటారు" అంటూ కిలకిలా నవ్వింది.

"చూశావా! ఇదసలు పిల్లా – పిడుగా?!" అంది కమల అత్తగారు నవ్వుతూ.

కమల కూడా సన్నగా నవ్వి రెండు చాక్లెట్లు, రెండు బిస్కట్లు కీర్తికిచ్చింది.

"ఓకే ఆంటీ బైబై. మా మమ్మీకి చెబుతాను మీ ఇల్లు మా ఇంటికంటే ఎంతో బాగుందని" అంటూ మెట్లెక్కి వెళ్లిపోయింది.

పిల్లలుండడం సరే, వాళ్ల దృష్టినుండి మనమెలాంటి విషయాలు తప్పించాలనేది చాలా కష్టమైన విషయం.

వాళ్లింట్లో ఇది ఉంది. మనకి లేదు. మనమూ ఎలాగైనా సమకూర్చుకోవాలి అనే మాటలను పిల్లలెదురుగా అస్తమానూ మాట్లాడితే వాళ్లూ అవే మాటలు బయటమాట్లాడతారు. ఇంట్లో ఉన్న పెద్దవాళ్లతో భేదాభిప్రాయాలు ఉన్నా పిల్లలముందే అల్లరిపడితే వాళ్లకందిన విధంగా అర్థంచేసుకుంటారు. వాళ్ళెళ్ళి అక్కడా ఇక్కడా చెబుతుంటారు.

మనమేం చేస్తే పిల్లలూ అదే చేస్తారు. మనమొకలాగ ఉండి పిల్లలు మరోలా ఉండాలని ఆశిస్తే కుదరదు. కమల దీర్ఘాలోచనలో పడిపోయింది. రేపు పుట్టబోయే బిడ్డను సక్రమంగా ఎలా పెంచాలా అనే ధ్యాసలో పడిపోయింది. కోడలి ఆలోచన పసిగట్టి "ఇప్పట్నించే మరీ ఆలోచించకు. సంతోషంగా మంచి దృశ్యాలు చూస్తూ, చక్కని సంగీతం వింటూ ఆరోగ్యంగా

*

ఇలా వుందేమో...

వి. నాగరత్న

పెళ్ళి

చాలాకాలం తర్వాత లక్ష్మి తన స్నేహితురాలు సుజాత ఇంటికి వెళ్ళింది. సుజాత ఎప్పట్లా సరదాగా, సంతోషంగా లేకుండా నీరసంగా, నిస్సత్తువగా కనిపించడంతో "ఏంటి, నీక్కూడా గన్యా వచ్చిందా ఏం? ముందా ఫాన్ హైలో పెట్టు తల్లీ.. నిన్ను కుట్టిన దోమొచ్చి నన్ను కుట్టగలదు" అంది లక్ష్మి.

సుజాత ఒక నీరసపు నవ్వుతో సరిపెట్టింది.

"కాఫీటిఫిన్ల సంగతలా వుంచి కనీసం మంచినీళ్ళయినా ఇస్తావా?" లక్ష్మి.

సుజాత చల్లటి నీళ్ళతోబాటు ఇద్దరికీ కస్టర్డ్ తెచ్చింది.

లక్ష్మి ఎంతో ప్రయాసపడినమీదట "వీణగురించి దిగులు పట్టుకుందే... అదేంటో, దాని వైఖరేంటో నాకు అంతుపట్టకుండా వుంది. ఎంత మంచి సంబంధాలు తెచ్చినా సుతరామూ పెళ్ళికి ఒప్పుకోవడంలేదు" అంటూ చెప్పుకొచ్చింది సుజాత.

"ఎవర్నయినా ఇష్టపడిందంటావా?"

"అలా అయినా మాకేం అభ్యంతరంలేదు. కానీ అదేం లేదంది"

"అయితే మైత్రిలాగేనన్నమాట?!"

"తను కూడా పెళ్ళిచేసుకోనంటోందా?"

"మనం కుదిర్చిన సంబంధం చేసుకోదట. సంప్రదాయాలకి కట్టుబడితే ఇక జీవితాంతం కట్లు తెంచుకోలేక, ఆ రొంపిలోనే వుండలేక చావాలంటూ వాదిస్తుంది. దాని ఆర్గ్యుమెంట్‌ముందు మీ తమ్ముడు చదివిన 'లా' ఎందుకూ పనికిరాకుండాపోయింది"

"ఏంటే లక్ష్మీ, ఈ కాలపిల్లలు చదువుకుని చెడిపోతున్నారా? మన పిల్లలే కాదు, చాలామంది ఇలాగే ఎదురుతిరుగుతున్నారు. మనం ఏం చేసినా వాళ్ళ మంచికోసమేగా.. అదెందుకు అర్థంచేసుకోరు?!" బాధగా అంది సుజాత.

ఇంతలో వీణ వచ్చి "అరే, ఆంటీ! ఎంతకాలానికొచ్చావ్?! బాగున్నావా?" అనడిగింది.

"కాసేపైంది. అన్నట్లు ఉద్యోగంలో సెటిలయ్యావుగా, మరి పెళ్ళెప్పుడు?"

వీణ, తల్లివైపు గుర్రుగా చూసి "దానిగురించి నీ బుర్ర కూడా తింటోందా?" అంది.

"అదేంటి వీణా, ఎప్పుడో ఒకప్పుడు చేసుకోవాల్సిందేగా.. అదేదో వయసులో చేసుకుంటే బాగుంటుంది. మైత్రీ అంతే, నచ్చినవాడు దొరకాలిగా అంటుంది.. ఈలోపు బెండకాయలా ముదిరిపోతే కష్టంకాదూ?!"

"ఆంటీ, మేం సుఖంగా వుండటం మీకిష్టంలేదా?"

"బాగా మాటలు నేర్చారుగానీ, మేం పెళ్ళిచేసుకోమంటున్నామే తప్ప మిమ్మల్నేం ముళ్ళపొదల్లోకి తోయడంలేదు"

"నన్నడిగితే పెళ్ళికంటే ముళ్ళపొద బెటర్. అవును, నాకిలాగే బాగుంది. సెకెండ్‌గ్రేడ్ సిటిజన్‌గా మారడం నాకెంతమాత్రం ఇష్టంలేదు"

"ఏంటీ?"

"అవునాంటీ! అమ్మ, నాన్నకి స్లేవ్. నువ్వు అంకుల్‌కి.. అలాగే ప్రతి భార్యా..."

వీణ మాటలు పూర్తి కాకుండానే "చదవేస్తే ఉన్న మతి పోయిందని ఇందుకే అంటారు. ఇంకా నయం, ఈ మాటలు మీ నాన్నముందు మాట్లాడావు కాదు" కోపంగా అంది సుజాత.

"నేనన్నదాంట్లో తప్పుందా, ఆంటీ నువ్వు చెప్పు"

"కాస్త భయమో, భక్తో వున్నంతనే బానిసలైపోతారా పిచ్చిపిల్లా?" అంది లక్ష్మి.

"నిజాలెప్పుడూ కటువుగానే వుంటాయ్ ఆంటీ, ఒప్పుకోనంతమాత్రాన అవి లేకుండాపోవు. అమ్మానాన్నలకి కోపం తెప్పించాలనేది నా ఉద్దేశం కాదు. అయితే నా జీవితం ఎలా వుండాలో నేనే కదా నిర్దేశించుకోవాలి. నాకో సంపూర్ణ వ్యక్తిత్వం ఉన్న మనిషిలా బ్రతకాలని వుంది. పెళ్ళంటూ చేసుకుంటే అది కుదరనిపని. అనవసరంగా నా జీవితాన్ని అతని చేతుల్లో పెట్టి ప్రతి నిమిషం ఒద్దికగా వుండటం నావల్లకాదు" నిక్కచ్చిగా చెప్పింది వీణ.

"అయితే నీకంటూ ఒక కుటుంబం అక్కర్లేదా? ఒంటరితనం ఎంత భయంకరంగా వుంటుందో నీకిప్పుడు అర్థంకాకపోవచ్చు కానీ తర్వాత చాలా సఫరవాల్సివస్తుంది"

"లేదాంటీ, బోర్‌కొడితే టోనీతో, హనీతో ఆడుకుంటాను. కొంచెం దగ్గరకు తీస్తే చాలు, అవెంత ప్రాణమిస్తాయి?! పెట్స్‌తో నాకు నిజంగా కాలం తెలీదు. సరే, ఇంకా లోన్లీగా అనిపిస్తే ఒకరిద్దరు అనాథపిల్లల్ని తెచ్చి పెంచుకుంటాను. ఆపైన నా కెరీర్ నాకు వుండనే వుంది" స్థిరంగా అంది వీణ.

"దీన్నే అతి తెలివి అంటారు. అందరూ తెలివితక్కువవాళ్ళై పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారా?" అంది తల్లి కోపంగా.

"ఇతర్ల సంగతి నాకనవసరం. నా మట్టుకు నాకు ఇంకొకరి చెప్పుచేతల్లో వుండటం సరిపడదు. ప్లీజమ్మా, నువ్వెందుకు అర్థంచేసుకోవు? పెళ్ళిచేసుకుని ఎందరు సుఖపడ్తున్నారు? చదువు, సంపాదన ఎన్నున్నా 'ఆఫ్టరాల్ ఆడది' అనిపించుకోవడం నాకిష్టంలేదు' అంటోన్న వీణవంక కళ్ళప్పగించి చూస్తుండిపోయారు లక్ష్మి, సుజాత.

ఈ కాలప్పిల్లలు కొందరు ఇలా మాట్లాడ్తున్నారంటే పెళ్ళిలో వున్న లొసుగులకు భయపడే కదా.. స్త్రీపురుషులు పులీమేకల్లాగాక స్నేహితుల్లా మెలిగేందుకు ప్రయత్నించలేమా?!

*



సీరియల్

గొల్లపూడి నారాయణరావు

తన భార్య సంఘంలో చేరడంతో పట్వారి ఆశ్చర్యానికి గురౌతాడు. పదిరోజులు గడిచినా ప్రతాప్ ఇంటికి చేరలేదు. ఈ విషయంపై రంగనాయకమ్మ రకరకాలుగా మాట్లాడుతుంది. ఆ మాటలు విన్న అఖిలాండం దు:ఖిస్తుంది.

(26 వ భాగం)

"ఇదేమి చిత్రమమ్మా?" అంటూ రంగనాయకమ్మ బయటికొచ్చింది.

కోదండరాంరెడ్డి కలిగించుకుని "అమ్మాయి మనసు కష్టపెట్టుకుంటుందని చెప్తే నా మాటలు విన్నావూ? ఇందాకటినుండి నీ ధోరణి నీదేకాని" అన్నాడు.

"నేనెవరినేం రాచిరంపాన పెట్టానయ్యా? నీవూ, అమ్మాయి కూడా అట్లాగే అంటారు?" అంది రంగనాయకమ్మ. ఆమె కంఠం రుద్ధమై, కళ్లనిండా నీరు తిరిగింది.

"చూశావా పెద్దయ్యా? ఇదే మా ఇంటి వరుస" అన్నాడు కోదండరాంరెడ్డి.

"చెల్లెమ్మా" అని పిలిచాడు పెద్దిరెడ్డి "ఇంటికయినదానవు. మాటిమాటికి కంటినీరు పెట్టకూడదమ్మా. అయినా అమ్మాయి కిష్టమైనప్పుడు నీకెందుకు?" అన్నాడు తిరిగి.

కన్నీటిని పమిటతో తుడుచుకుని "అది కాదన్నయ్యా. దానికేం తెలుసు? పిచ్చిపిల్ల మొగుణ్ణి ఏమో అన్నాననుకుని ఏడుస్తుందిగాని రేపటి కష్టనిష్టూరాలన్నీ దానివిగాదూ?" అంది రంగనాయకమ్మ..

పెద్దిరెడ్డి తలూపి నెమ్మదిగా లేచి నిల్చున్నాడు. "మళ్లీ వస్తా బావయ్యా"

"అదేమిటి పెద్దయ్యా. పనిమీద వచ్చినట్లున్నావు చెప్పకుండానే వెళుతున్నావేం?" అన్నాడు కోదండరాంరెడ్డి.

"నీతో మాట్లాడదామనొచ్చాను. కాని, కొద్దిగా ఆగి మళ్లీ వస్తాలే" అన్నాడు పెద్దిరెడ్డి. ఇంటిమెట్లు దిగి బజారుకెళ్లిపోయాడు.

రంగనాయకమ్మ లేచి లోపలికెళ్లింది. అప్పుడే తిరిగి బయటికొచ్చింది.

"చూశావటయ్యా నేనేం తప్పు మాట్లాడానూ? అమ్మాయి ఇంట్లో మంచం మీదపడి ఇంకా వెక్కి వెక్కి ఏడుస్తూనే ఉంది" అందామె.

కోదండరాంరెడ్డి నవ్వుతూ లేచి "నువ్వు ఇక్కడే ఉండు, అమ్మాయిని నవ్వించి బయటికి తీసుకొస్తాను" అని లోపలికెళ్లిపోయాడు.

రంగనాయకమ్మ మూతి విరుచుకుంటూ అక్కడే నిలబడిపోయింది.

✳ ✳ ✳

మాగాటి పొలమంతా పులకతడికి తిరిగింది. వరిదుబ్బులు అప్పుడే గంటకట్టుకుని వస్తున్నాయి. కోదండరాంరెడ్డి తన మాగాణి పొలమంతా తిరిగి ఎంద్రకాయ కన్నాలు బిగదొక్కుకుంటూ పటేలు పొలంవైపు వచ్చాడు. గెనెంపై నిలబడి పటేలు పొలంవైపుకు చూశాడు. పటేలు పొలమంతా దుమ్ము ఎండిపోయి బండబారి కనిపిస్తోంది. అందుకు లోలోపల ఎంతగానో జాలిపడ్డాడు.

అంతలోనే నాటువేసిన పొలంలో గొడ్డుమేస్తుండడం కనిపించింది. గెనెం మీదుగా తిరిగిపోయి దానిని దూరంగా తోలివచ్చాడు. అప్పుడే పెద్దిరెడ్డి కర్ర తవగాల భుజాన పెట్టుకుని అక్కడికొచ్చాడు.

అతడు వస్తూనే "బావయ్యా నీ మనసు జాలి మనసయ్యా" అన్నాడు.

"అంతదూరాన ఉండగానే పొగుడుతూ వస్తున్నావేమిటి పెద్దయ్యా?" అన్నాడు కోదండరాంరెడ్డి.

"నీ పేరు చెబితేనే పటేలు మండిపడుతుండేవాడు. అతడికసలు నీ పొడే గిట్టదు. అలాంటప్పుడు అతడి చేలో గొడ్లు మేస్తుంటే చూడలేక తోలివస్తున్నావు గాదూ?"

"దానిదేమిటోయి. ఇరుగుపొరుగు అన్న తర్వాత ఆ మాత్రం చూడకపోతే ఎట్లా?"

"అది నిజమే. కానీ, నీ పొలంలో గొడ్లు పడి మేస్తుంటే అతగాడయితే చూస్తూ నిలబడతాడే గాని చచ్చినా తోలడు"

"పోనీలే పెద్దయ్యా. ఎవరి పాపం వాళ్లది. పైరుచేలో గొడ్లు మేస్తుంటే చూస్తుంటామా? అదీగాక అతడు ఇంటిపట్టున కూడా లేదు గదా? అందులోనూ అతడి కున్న ముప్పై ఎకరా లకు ఒక్క ఎకరమే గదా నాటు పడింది. వచ్చిన ప్పుడల్లా ఒక కన్ను దానిమీద ఉంచడం మన విధి" అన్నాడు.

పెద్దిరెడ్డి నవ్వి "నువ్వు కల్లాకపటం తెలియని వాడవు బావయ్యా"



అన్నాడు.

కోదండరాంరెడ్డి కూడా వచ్చీరానట్లుగా నవ్వాడు. ఇద్దరూ కలిసి పెద్దిరెడ్డి పొలంవైపుకు నడిచారు. పెద్దిరెడ్డి పోయించిన కొత్తబందకట్టలపై ఎదురెదురుగా కూర్చున్నారు. రెండు నిమిషాల తర్వాత కోదండరాంరెడ్డి సంభాషణ కొనసాగించాడు.

"పెద్దయ్యా ఇందాక నువ్వు మా ఇంటికి పనిమీదవచ్చి ఊరికే తిరిగివెళ్లిపోయావు. ఏమిటది?" అనడిగాడు.

"పటేలు రజాకార్లతో కలిసి గ్రామాలపైబడి దోపిడీలు సాగిస్తున్నాడట. ఆ విషయమే మాట్లాడదామని వచ్చాను"

"అరె, విచిత్రంగా ఉందే.. భార్యను తీసుకెళ్లాడు గదూ, ఆమెను ఎక్కడుంచాడు?"

"భార్యను, కొడుకును బావమరుదుల దగ్గరుంచి మరునాడే టౌనుకెళ్లిపోయాడట"

"నిజమేనా పెద్దయ్యా? నమ్మశక్యంగా లేదు. హిందూపుటక పుట్టిన వాడెవడైనా రజాకార్లతో కలసి పైగా హిందువులనే దోచుకుంటాడంటావా?"

"నేను అబద్ధం ఆడుతున్నానా బావయ్యా? నిన్న మా బావమరిదొచ్చాడు. పటేలుగురించి చాలా సంగతులు చెప్పాడులే. పటేలు, బడేమియా ఒక్క కంచంలో తిని ఒక్క మంచంలో పడుకుంటున్నారట" రజాకార్లను తీసుకుని మనగ్రామం కూడా రావాలని అనుకుంటున్నారట"

కోదండరాంరెడ్డి నిట్టూర్చి "ఊ..." అంటూ తలూపాడు. "చూడబోతే పిల్లవాడు కూడా ఇంటివద్ద లేకుండా పోయాడు. రజాకార్లగుంపు ఎప్పుడొచ్చి పడుతుందోనని గుండెలవిసిపోతున్నాయి"

"దానికి ఎవరుండి మాత్రం చేసేదేమిటీ? చిల్లరమల్లర ధాన్యం ఏమన్నా ఉంటే భద్రం చేసుకోవడమే మంచిది"

"ఇంకా భద్రం చేసుకునేదెక్కడా? మా బావమరిదిగారి ఊళ్లో పాతళ్లలో ఉన్న ధాన్యమంతా తోడి దోచుకుపోయారట"

"ఇక్కడ లాభంలేదోయ్ పెద్దయ్యా, యూనియన్ గ్రామాలకు తోలుకెళ్లి అక్కడ భద్రం చేసుకోవడం మంచిది"

"నిజమే బావయ్యా, నువ్వు చెప్పిన ఉపాయం బాగుంది" అన్నాడు పెద్దిరెడ్డి తర్వాత కాసేపు ఆ మాటా, ఈ మాటా మాట్లాడారు. అప్పటికి పొద్దుగూక వస్తోంది. ఇద్దరూ లేచి ఇంటిదోవ పట్టారు.

✻✻✻

వారిద్దరూ ఇంటికొచ్చేసరికల్లా కనుచీకటి పడుతోంది. ఇంటిముందు మంచంపై ప్రతాప్‌రెడ్డి కూర్చున్నాడు.

అతన్ని చూడగానే కోదండరాంరెడ్డి "ఎప్పుడు నాయనా రావడం?" అనడిగాడు.

"ఇప్పుడే మావయ్యా" అన్నాడు ప్రతాప్.

ప్రతాప్ మాటలు వినిపించి పెద్దిరెడ్డి కూడా లోపలికొచ్చి "మా యాదవ కూడా వచ్చాడా నాయనా" అనడిగాడు.

"ఇద్దరం కలిసే వచ్చాం బాబాయ్" అనిచెప్పాడు ప్రతాప్‌రెడ్డి.

"పోనీలే సమయానికి వచ్చావు, అంతేచాలు" అన్నాడు పెద్దిరెడ్డి.

"సమయమంటున్నారేమిటి బాబాయ్? ఏమిటా సమయం?" అడిగాడు ప్రతాప్.

"రజాకారులు మన గ్రామం వస్తారని తెలిసింది. అప్పటినుంచి భయంతో తన్నుకలాడుతున్నాం"

"ఆ విషయం మాకూ తెలిసింది. అందుకనే త్వరగా బయల్దేరి వచ్చేశాం" అన్నాడు ప్రతాప్‌రెడ్డి.

కోదండరాంరెడ్డి వైపుకు చూశాడు పెద్దిరెడ్డి.

"విన్నావా బావయ్యా?" అన్నాడు.

"విని మనం చేసేదేమిటోయ్ ఎట్లా జరగవలసుంటే అట్లా జరుగుతుంది" అన్నాడు కోదండరాంరెడ్డి.

"అంతే బావయ్యా" అన్నాడు పెద్దిరెడ్డి. "ఇక ఇంటికెళ్తా" అంటూ వెనక్కి తిరిగి వెళ్లిపోయాడు.

కోదండరాంరెడ్డి ఇంట్లోకి వెళ్లాడు. పేటుకందువా తీసి దండాన వేస్తూ "అమ్మాయ్" అని పిలిచాడు.

లోపలినుండి అఖిలాండం "ఏమిటినాన్నా?" అంటూ వచ్చింది.

"మీ ఆయనొచ్చాడు చూశావా?"

"చూడడం ఏమిటి నాన్నా. ఆయన ఇంతకుముందే వచ్చారు. స్నానానికి నీళ్లు తోడాను. అన్నం వడ్డించాను. భోంచేసి వెళ్లి బయట కూర్చున్నారు"

"అట్లాగా,; ఇప్పుడే వచ్చాడేమో అనుకుంటున్నాను. కానీ, అమ్మాయ్ ఒక మాట, ఉదయం మీ అమ్మ అన్నమాటలు మీ ఆయనతో చెప్పేవుసుమా, మనసు కష్టపెట్టుకుంటాడు"

అఖిలాండం నవ్వి "అదేమిటి అమ్మ మాత్రం ఏమన్నదీ ఆయనతో చెప్పడానికీ" అంది నవ్వుతూ. వెనక్కితిరిగి వెళ్లిపోతున్న కూతురివంక చూసి నవ్వుతూ అలాగే నిలబడిపోయాడు కోదండరాంరెడ్డి.

✻✻✻

మర్నాటి ఉదయంనుండి ప్రతాప్‌రెడ్డి, యాదవరెడ్డి ఇద్దరూ గ్రామ యువకులందరికీ శిక్షణివ్వడం ప్రారంభించారు. ఆ రోజే గ్రామంలో రక్షణదళం ఏర్పాటైంది. దానితో గ్రామం వారంతా నిర్భీతిగా ఎవరి పనుల్లో వారు నిమగ్నులైపోయారు. ప్రశాంతంగా పదిరోజులు గడిచిపోయినయ్.

సాయంత్రం అరపొంటె పొద్దుంది. ఊరి బయట చింతచెట్టు చివర కొమ్మల్లో కూర్చున్న మల్లారెడ్డికి ఏమీ తోచక చింతకాయ కోసి నోట్లో వేసుకున్నాడు. నోరు పులుపుకు తిరిగింది. పళ్ళు గొర్లుపోయాయి. హఠాత్తుగా పడమరవైపుకు చూపులు సాగించాడు. దూరంగా పెద్ద గుంపొకటి కనిపించింది. పరీక్షగా చూశాడు. చివరికది రజాకారు మూకగా నిర్ణయించుకున్నాడు. మరుక్షణమే కొమ్మకు తగిలించిన కొమ్ము బూరనుతీసి ఊదాడు. అది రైలు కూతలా మైలు దూరంలోనున్న వారందరికీ వినిపించింది.

ఆ మరుక్షణమే ఎక్కడివాళ్లక్కడ ఎదగొర్లు విప్పేసి, ఊరి వైపుకు పరుగులమీద వచ్చేస్తున్నారు. పదినిమిషాల్లో ఊరి బయట పొలాలపై ఉన్న ప్రజలంతా ఊళ్ళోకొచ్చేశారు. శిక్షణపొందిన యువకులందరూ బాణా కర్రలతో, ఈటెలతోవచ్చి సర్కారు చావడివద్ద పోగయ్యారు.

ఆ మరుక్షణమే మల్లారెడ్డి అక్కడికి పరుగెత్తుకుని వచ్చి "రజాకార్లు వస్తున్నారు" అన్నాడు రొప్పుతూ.

"రజాకార్లు ఇప్పుడెంత దూరంలో ఉన్నారు?" అనడిగాడు యాదవరెడ్డి.

"దాదాపు ఇప్పుడు మన ఊరి బయటి సావుళ్ల దగ్గరికొచ్చిఉంటారు" జవాబిచ్చాడు మల్లారెడ్డి.

ప్రతాప్‌రెడ్డి కలిగించుకుని "అయితే వాళ్లను మనం ఊరి వెలుపలనే ఎదుర్కొందాం పదండి" అన్నాడు.

వెంటనే అక్కడివారంతా ఉరుకులతో ముందుకు కదిలారు. వారిని చూసి గ్రామంలోని మిగతావాళ్లంతా రోకళ్లు, రాగోలు, పారలు, గడ్డపలుగులు ఆయుధాలుగా తీసుకుని బయల్దేరారు. మరికొందరు కారపుకుండలు తీసుకుని బయల్దేరారు.

ఈ విధమైన హంగామాతో పరుగులెత్తుకుని వస్తున్న తెలుగుగడ్డ ప్రజానీకాన్ని చూసి రజాకార్ల హృదయాలు బేజారెత్తినయ్. దూరంగానే నిలబడిపోయారు. బడేమియా పక్కనే నిలబడిఉన్న పటేలు అయోధ్యారాంరెడ్డి హృదయం మరీ దద్దరిల్లిపోయింది.

వేలాది ప్రజలు నలుదిశలా కమ్ముకుని రావడంతో బడేమియా కంగారుపడ్డాడు. వెంటనే మిలటరీ ఆఫీసరును చూసి "ఖాన్ సాహెబ్జీ గన్ నికాలో" అన్నాడు ఆదుర్దాగా.

ఖాన్ సాహెబు తూటాలు తీసి తుపాకీలోకి ఎక్కిస్తున్నాడు. ఇంతలో తూర్పునుండి పడమర దిశగా వేగంగా వీస్తోన్న గాలితో ఎర్రటి కారప్పొడి కలిసొచ్చి రజాకారుల గుంపంతటి కళ్ళలో పడి మంటెత్తిచ్చింది. కళ్లు ఎత్తి చూడలేక రజాకారులంతా ఉక్కిరిబిక్కిరైపోతున్నారు.

ఆ సమయంలోనే ఇంకోవైపు నుండి వడిశెలతో విసురుతున్న రాళ్లు రయ్‌మని మోతలిడుస్తూ వందలకొద్దీ వచ్చి మీద పడుతున్నాయి. రాళ్ల వర్షం ముందు నిలబడలేక రజాకారుల గుంపు వెనక్కి తిరిగింది. అది గమనించకుండానే మిలటరీ ఆఫీసరు ఖాన్‌సాహెబ్ చేతిలో తుపాకీని జనంవైపుకు తిప్పి పేల్చాడు.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్

కె శివలీల

ఇల్లు - హాస్టల్

ప్చ్... అప్పుడే ఎనిమిదైందా? టైంపీస్ వైపే అరమోడ్పు కన్నులతో చూసిందా అమ్మాయి. ఇవ్వాళ ఆదివారమేగా... ఓ అరగంటాగి లేద్దాంలేద్దూ... అనుకుంటూ మళ్లీ నిద్రలోకి జారుకోబోయింది. అంతలోనే గుర్తొచ్చిందా సంగతి. 'అమ్మో మధ్యాహ్నం వరకూ ఆ ఆకలి బాధ భరించడం నా వల్లకాదు' అనుకుందామె స్వగతంలో. ఇంకేముంది ఆమె నిద్ర మత్తు కాస్తా ఎగిరిపోవడంతో నీరసంగా లేచికూర్చుంది. ఇంతకీ ఏంటా సంగతి?

టీవీగైడ్ తిరగేస్తున్న అమ్మాయి చూపు ఒక్క క్షణం అక్కడే నిలిచిపోయింది. ఉలిక్కిపడి వాచ్ చూసుకుంది. 'హవ్వో మూవీ స్టార్టయిపోయుంటుంది. లెట్స్‌గో...' అంటూ బయల్దేరబోతున్న ఆ అమ్మాయి వెంటనే ఆగిపోయింది. షిట్... అంటూ చేతిలో ఉన్న టీవీగైడ్‌ను ఓ మూలకు గిరాటేసింది. నిస్తేజంగా కుర్చీలో కూలబడింది. ఎందుకలా?

ఆ అమ్మాయి నీరసానికీ, ఈ అమ్మాయి నిస్తేజానికీ కారణమొక్కటే. తామున్నది ఇంట్లోకాదన్న విషయం గుర్తుకురావడం. ఏంటీ... సరిగా అర్థంకాలేదా? మరైతే ఆలస్యమెందుకు వీరి అనుభవాలు చదవండి మరి.

“ఇంట్లో చక్కగా ఎంజాయ్ చేసేవాళ్ళం. వెంటనే హాస్టల్ వాతావరణానికి అలవాటు పడాలంటే కొంచెం ఇబ్బందిగానే ఉంటుంది. ఓరోజు ఏం జరిగిందంటే...” అంటూ వివరిస్తోంది బిఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్న మనీషా.

“... ఎక్‌బార్ ఆజా ఆజా ఆజా....” అంటూ హిందీ పాట వినిపించింది. వావ్... నా ఫేవరేట్ సాంగ్ వస్తోందే... అనుకుంటూ గబగబా రూంలోంచి బయటికొచ్చాను. పాట వినిపిస్తున్న దిశగా నా అడుగులు పడుతున్నాయి. టీవీరూంలోకి ఎంటరయ్యాను. నేనూ పాడటం మొదలెట్టాను. అక్కడున్న వారందరూ నన్నోసారి చూశాను. నేను పట్టించుకునే స్థితిలో లేను. ఆ పాటయిపోయింది. యాడ్స్ వస్తున్నాయి. నేను నేరుగా ముందుకెళ్లాను. టీవీ ముందున్న రిమోట్ అందుకున్నాను. రెండు, మూడు, నాలుగు... ఛానెల్స్ మార్చడం మొదలెట్టాను. 'హలో... ఏంటీ ఇష్టమొచ్చినట్లు ఛానెల్స్ మారుస్తున్నావ్. సీనియర్స్ ఇక్కడున్నారన్న విషయమే మర్చిపోయినట్లున్నావే. అయినా వచ్చినప్పటినుంచి చూస్తున్నాను. చాలా అడ్వాన్స్‌డ్‌గా ప్రవర్తిస్తున్నావ్? సీనియర్స్‌ను గౌరవించడం తెలీదా? లేక తెలియనట్లు నటిస్తున్నావా?' ఖంగుమందో కంఠం. ఉలిక్కిపడ్డాను. అప్పుడర్థమైంది నేనెక్కడున్నానో... 'సారీ మామ్...' అంటూ రిమోట్ టీవీ దగ్గర పెట్టేసి నెమ్మదిగా జారుకున్నాను” అంది మనీషా.

“అవును. ఇంట్లో అయితే మనదే రాజ్యం. రిమోట్‌కు కేరాఫ్ మనమే. ఇష్టమొచ్చిన ఛానెల్ మార్చుకోవచ్చు. కానీ హాస్టల్లో సీనియర్స్, సూపర్ సీనియర్స్ ఉంటారు. వాళ్లకిష్టమైన ఛానెల్స్ చూడాలి. వాళ్లకు నచ్చిన సీరియల్సే చూడాలి. కాదు అని డిమాండ్ చేయడమనే మాట పక్కన పెట్టండి. కనీసం రిక్వెస్ట్ చేయాలన్నా మేం భయపడతాం. పోనీ మనకిష్టంలేని ప్రోగ్రామ్ చూడడమెందుకు అని టీవీరూంలోంచి వెళ్లబోయామనుకోండి... 'ఏంటీ వెళ్లిపోతున్నావ్... అంటే మా టేస్టంత బాలేదనేగా అర్థం. మేం టైం వేస్ట్ చేసుకునేవాళ్లమనేగా నీ అభిప్రాయం' అంటూ మండిపడతారు. సీనియర్సుతో జగడాలా... టెన్షన్ కైకూ లేనేకా యార్... వాళ్ల ఇష్టమే మా ఇష్టం అనుకుంటే సరి. అలా కాదంటారా టీవీ ఉందన్న విషయమే మన మెమొరీనుండి డిలీట్ చేస్తే చాలు” అని చెబుతోందో చలాకీ అమ్మాయి.

“ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేయడం అన్న ఒక్క మాట తప్పితే... హాస్టలంటే నిజంగా జైలు లాంటిదే. టైముకు కచ్చితంగా బ్రేక్ ఫాస్ట్ చేయాలి. లేకపోతే ఆపూట ఉపవాసమే. ఓరోజు... కాలేజీ లేదు కదాని చక్కగా నిద్రపోతున్నాను. హాస్టల్లో ఉన్నానన్న విషయమే మర్చిపోయాను. ఇంకేముంది బ్రేక్‌ఫాస్ట్ సంగతి గోవిందా. లేట్‌గా లేచినందుకు శిక్ష. కనీసం మా రూమ్మేట్స్ ఉన్నట్లయితే బ్రేక్‌ఫాస్ట్ తీసిపెట్టేవారేమో. వాళ్ళు వీకెండ్స్‌కు ఇంటికెళ్లడం నిజంగా బాధాకరమైన విషయం” అంటోంది సజల.

“అబ్బా... పదకొండు గంటల తర్వాత అసలు టీవీ చూడనివ్వరు... హాస్టల్లో చేరితేనే సరి. ఏ బాదరబందీలుండవు. చక్కగా ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. ఎంతసేపైనా టీవీ చూడొచ్చు”

మీరు దే స్కాలరా? 'ఇదేం పాడు అలవాటురా... ఎప్పుడూ టీవీకి అతుక్కుపోయే ఉంటావు' అని మమ్మీ మందలించినప్పుడు మీరూ ఇలానే ఆలోచించారా? మరిప్పుడు మీకేమనిపిస్తోంది....

*

అనుబంధానికి చోటెక్కడిది?

చందు

సెట్స్‌లో యువతీ యువకుల్ని గమనిస్తూ ఉంటాను. ఒకరిద్దరిని మినహాయిస్తే చాలామంది కళ్ళలో ఏ రకమైన ఫీలింగూ ఉండదు. ఒక ఆప్యాయతా లేదు. ఒక మర్యాదా లేదు. ఇవి కొరవడి పరిస్థితులకు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ లెక్కన మా జీవితాల్లో చోటుచేసుకున్న దుర్భర సంఘటనలకు ఎన్ని వందలసార్లు ఆత్మహత్య చేసుకోవాలి?!

కుట్లు, అల్లికలు నాకొక పెద్ద మెడిటేషన్

కుట్లు, అల్లికలు నాకు పెద్ద మెడిటేషన్. ఇంట్లో ఎవరో మనుషులున్న భావన కలిగేలా టీవీ ఆన్ చేసివుంచి కుట్టుకుంటాను. షూటింగ్ లేకపోతే కుట్టడమే నాకు తోడుగా ఉంటుంది. మైండ్ ఎప్పుడూ ఒక వైపు యాక్టింగ్ గురించి, మరోవైపు కుట్టడం గురించే ఆలోచిస్తుంది. కాలక్షేపం కోసం రమాప్రభ కుడుతూ కూర్చుంటుందని చాలామంది అంటూ ఉంటారు. కాలక్షేపం అనేది చిన్నమాట. నా దృష్టిలో అదొక మెడిటేషన్.

'నిన్ను నీవు తక్కువ చేసుకోవద్దు'

'నిన్ను నీవు తక్కువ చేసుకోవద్దు' అన్న సిద్ధాంతాన్ని నమ్ముతాను. అలాని ఎక్కువగానూ అనుకోవద్దు'. కృపానంద్ పాటియార్ అనే స్వామీజీ ట్రైన్‌లో వెళుతుంటే 'నీవు భిక్షగాడిలా ఉన్నావు. ఫస్ట్ క్లాస్‌లో ఎక్కావు' అని అవహేళన చేస్తే నవ్వుతూ ఊరుకున్నారట. స్వామీజీ టీసీకి ఫ్లైట్ టిక్కెట్, ట్రైన్ ఫస్ట్ క్లాస్ టిక్కెట్లు చూపించారు. ఇందులో నీతి ఏమంటే... 'నీ గురించి గొప్పగా చెప్పుకోవద్దు. ఒకవేళ నీ గురించి ఎవరన్నా తక్కువ అంచనా వేసినట్లయితే నువ్వు ఎవరో వాళ్ళకి తెలియపరచు'. నాకు కూడా ఇలాంటి సంఘటన ఎదురైతే నేనేమిటో గుర్తు చేస్తా. కానీ ఇంతవరకు ఇటువంటి పరిస్థితి నాకు ఎదురుకాలేదు.

అది తత్త్వమే కానీ ఆధ్యాత్మికం కాదు

'రమాప్రభ బాబాను కొలుస్తోంది కాబట్టి ఆధ్యాత్మికంగా మాట్లాడుతోంది' అని నన్ను ఎవరైనా అనుకోవచ్చు. జీవితంలో దెబ్బలు తిన్నవాళ్ళ మాటల్లో ఆధ్యాత్మికత గోచరిస్తుంది. కానీ దాన్ని నేను తత్త్వం అంటాను. బాబాను నమ్ముతాను. కానీ పూజలు చేయను. వ్రతాలు నోయను. గుళ్ళకు కూడా పెద్దగా వెళ్ళను. అనుభవాన్ని బట్టి పరిపక్వత వస్తుంది.

సావిత్రమ్మ పేరు చెప్పడానికి సిగ్గు పడుతున్నా

సినిమా వాళ్ళంతా నా వాళ్ళే. ఒక ఫ్యామిలీగా జీవించాం. ప్రత్యేక అభిమానం, ఎక్కువ అభిమానం అంటూ ఎవరి మీదా లేదు. కాకపోతే యస్.వి. రంగారావు, జి.వరలక్ష్మి, సావిత్రమ్మలంటే ఎక్కువ ఇష్టం. సావిత్రమ్మ పేరు చెప్పడానికి సిగ్గు పడుతున్నాను. ఎందుకంటే సావిత్రమ్మ ఎవరో తెలియని వాళ్ళు కూడా ఆమె పేరు చెబుతున్నారు. ఇది పెద్ద కామెడీ. జీవితం అన్నాక ఒక్క విషయమే ఉండదు కదా! చాలా ఉంటాయి. ఒక్కొక్కదానికి ఒక్కొక్క ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉంది. నేనంటే అందరికీ ఇష్టమే. చిన్న పిల్ల దగ్గర్నుంచీ అక్క, వదిన, కోడలు, అమ్మ, అమ్మమ్మ, జేజమ్మ వరకు అన్ని పాత్రల్లో నటించడమే అందుకు కారణం.

నువ్వు ఎలా వున్నావో నేను కూడా అలాగే ఉండాలని అనుకోకూడదు. నా పరిస్థితిని నీకు అన్వయించుకుని నాకు సలహా ఇచ్చినపుడే పరిపక్వత కలిగిన మంచివ్యక్తి కింద లెక్క. నా ఫ్యామిలీలో తమాషాలు, కామెడీలు ఎక్కువ జరుగుతుంటాయి. ఏ రిలేషన్‌షిప్ ఏమిటో తెలియనట్లుంటారు. రిలేషన్లు మారిపోయినట్లుంటాయి. ఈ మాటలు ఎవరికి తగలాలో వారికి తగిలితే చాలు. వాటన్నింటినీ కామెడీగా తీసుకుని ఆరోగ్యంగా ఉంటా. సీరియస్‌గా తీసుకుంటే అనవసరంగా మనమే నష్టపోతాం.

ప్రస్తుత పరిస్థితే అన్నిటికీ మూలకారణం. అవసరం ఉంటే అనుబంధం కొనసాగుతుంది. అవసరమే లేకపోతే అనుబంధానికి చోటెక్కడిది? అన్నదమ్ములు చిన్నప్పటినుంచి ఎంతో అన్యోన్యంగా పెరిగారు. 30, 40 సంవత్సరాల వయసొచ్చాక అన్నయ్యను తమ్ముడో, తమ్ముణ్ణి అన్నయ్యో చంపాడని వింటున్నాం. కారణాలు ఏవైనా కావచ్చు. అప్పటి పరిస్థితే అంతటి దారుణానికి దారితీస్తుంది.



✻

చూసి
గియ్యండే



ఎవరి ఆహారం ఏంటో..



హేయ్...
సున్నాలు
త్రిభుజాలు
ఎన్ని వున్నాయి?



ఎందులో ఎక్కువ ముక్కలున్నాయ్



మిస్సయిన
ముక్క
ఏదబ్బా...!



ఎవరి
టోపీ
ఏదో!!





వేరుగా వున్న కుక్క ఏది?

రంగులు పుయ్యండోచ్

?...దగ్గర ఎన్ని చుక్కలుండాలి?

ఎవరి చేతిలో ఏముంది?



జవాబులు

ఎవరి ఆహారం ఏంటో...

1.dog=bone 2.cat=milk 3. mouse=cheese4. sheep=grass

హేయ్... సున్నాలు, త్రిభుజాలు ఎన్ని వున్నాయి?

18 సున్నాలు, 23 త్రిభుజాలు

ఎందులో ఎక్కువ ముక్కలున్నాయ్?

సి లో ఎక్కువ ముక్కలున్నాయి.

మిస్సయిన ముక్క ఏదబ్బా...!

మూడవది.

వేరుగా వున్న కుక్క ఏది?

మూడవ కుక్క.

ఎవరి టోపీ ఏదో?

1.డి, 2.సి, 3.బి, 4.ఎ

?...దగ్గర ఎన్ని చుక్కలుండాలి?

ఒకటి

ఎవరి చేతిలో ఏముంది?

1.ఎ, 2.సి, 3.బి

ఎలుక కావాలా!



నేస్తాలూ... కాగితాలతో మీరు రకరకాల బొమ్మలు చేస్తుంటారు కదూ. మరైతే మీకు ఎలుకను తయారుచేయడం వచ్చా? రాదా... అయితే ఇది చదివి, చేయండి. ఇంకా వీటిని మీ నేస్తాలకు బహూకరించవచ్చుకూడా. సరేనా.

కాగితం ఎలుక తయారీకి ఏమేం కావాలంటే... మందపాటి కాగితం, బ్లాక్ స్కెచ్, గమ్, కత్తెర.

ఎలా చేయాలంటే... ముందు కాగితాన్ని చతురస్రాకారంలో కత్తిరించండి. దీన్ని మధ్యకు మడవండి. రెండవ బొమ్మలో వుంది చూశారా... అలాగన్నమాట. ఇప్పడు మడత విప్పండి. మూడవ బొమ్మలోలాగా. ఇప్పడు అటూ ఇటూ వున్న అంచులను మధ్యకు డైమండ్ షేప్‌లో మడవండి (4వ బొమ్మ). ఇప్పడు మీకు ఒకేలాంటి త్రికోణాకారపు కాగితాలు రెండు కనిపిస్తున్నాయికదూ. వాటిని బాగా దగ్గరగా చేసి గమ్‌తో అంటించండి (5వ బొమ్మ). లేదా అక్కడ గమ్‌టేప్ వేసినా సరిపోతుంది. దీంతో ఎలుక శరీరం సిద్ధమైనట్టు.

ఇప్పడు మరో కాగితం తీసుకుని దానిమీద ఎలుక చెవులు, తోక ఆకారం గీసి కత్తిరించండి. వీటిని ఇందాక మనం తయారుచేసిన ఎలుక శరీరానికి అంటించండి. ముందువైపు బ్లాక్ స్కెచ్‌తో కళ్లు, మీసాలు గీయండి. పైన రెండు ఎలుకలు కనిపిస్తున్నాయిగా. అలాగన్నమాట. అంతే... కాగితంతో చేసిన ఎలుక బొమ్మ రెడీ. తమాషాగా వుందికదూ. ○



ఎస్. దయానిధి,
జిల్లా కార్యదర్శి, సి.పి.ఎం., వేలూరు జిల్లా

ఉత్తర భారత దేశంలో 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ భారత స్వాతంత్ర యుద్ధం అని అందరూ భావిస్తున్నారు. అలాగే దక్షిణ తమిళనాడులో "వీర పాండ్య కట్టబొమ్మన్" ను కూడా స్వాతంత్ర్య యోధుడుగా గుర్తిస్తారు. అయితే వీటన్నిటికీ మునుపే భారత దేశంలోనే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన తొలి తిరుగుబాటు ఉత్తర తమిళనాడులోని వేలూరు కోటలో జరిగింది.

వేలూరు సిపాయిల తిరుగుబాటు

ద్విశత వార్షికోత్సవం

వేలూరు జిల్లా తమిళం, తెలుగు, కన్నడం, ఉర్దూ మొదలగు అన్ని భాషల ప్రజలకు ఆలవాలం. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అన్ని మతాల సర్వ సమ్మతాలే అని సౌభ్రాతృత్వంతో జీవనం సాగించే జిల్లా ఇది.

భారతదేశాన్ని ఆక్రమించడానికి ఫ్రెంచి, ఆంగ్లేయ సామ్రాజ్యవాదులు కలహించుకొన్న ప్రాంతం ఇది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులనెదురించి సాయుధ తిరుగుబాటుకు శ్రీకారం చుట్టింది కూడా ఈ నేలే! 1806 జులై 10 వేలూరు కోటలో భారతీయ సిపాయిలు జరిపిన తిరుగుబాటు ఆంగ్లేయుల క్రూర నిర్బంధంతో విఫలమైంది. అయితే సిపాయిలు తమ బలిదానాలతో, ఆత్మ త్యాగాలతో ఈ ప్రాంతానికి ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెట్టారు. ఈ తిరుగుబాటు వారసత్వంగా ఈ నాటికీ వేలూరు జిల్లాలో హిందూ ముస్లిం సమైక్యత వెల్లి విరుస్తోంది. బాబ్రీ మసీదు ఉదంతంలో భారత దేశం యావత్తూ మత కలహాలతో అట్టుడుకినా వేలూరులో మాత్రం హిందూ ముస్లింలు సోదర భావంతో సమైక్యతను సంరక్షించారు.

ఏ మతాన్ని అవలంభించినా, కష్ట జీవుల వేదనలు, బాధలు ఒకటే! పేదరికం, నిరుద్యోగం, కుటీర పరిశ్రమల ధ్వంసం, కర్మాగారాలు మూత లాంటి సమస్యలతో సతమతమయ్యే వారు సామాన్య ప్రజలే కాదా? ఆకలితో నకనకలాడే కడుపులు పేదవారివే? ఇలాంటి జీవిత వాస్తవాలతో బతుకు పోరాటం చేస్తూ, వేలూరు జిల్లాలోని వామ పక్ష ఉద్యమాలు కూడా కుల మతాల తారతమ్యాలను అధిగమించి ప్రజల హృదయాలను ఏకం చేసి నవయుగ సృష్టి కోసం ప్రజలను నడిపిస్తున్నాయి. వేలూరు సిపాయిల తిరుగుబాటు ద్విశత వార్షికోత్సవ సందర్భంగా సామ్రాజ్యవాద వ్యతిరేక స్వరాన్ని, ప్రజల సమైక్యతా పతాకాన్ని, పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకొందాం.

* * *

వేలూరు : తిరుపతి నుండి 105 కి.మీ దూరం. బస్సు, రైలు సౌకర్యం ఉంది.

చిత్తూరు నుండి 35 కి.మీ దూరం

వేలూరు కోట విశిష్టత

వేలూరు కోట నాయక పాళేగాళ్లచే నిర్మించబడింది. వీరు విజయనగర సామ్రాజ్యానికి సామంతులు: కౌటిల్యుడు రచించిన "విశ్వ కర్మ" శాస్త్రంలో పేర్కొన్న 12 రకాల కోటలలో "ఏకముఖదుర్గం" అంటే ఒకే ఒక ప్రవేశ ద్వారంతో నిర్మించబడింది. ఇది 136 ఎకరాల విస్తీర్ణం కల్గి వుంది. దాని చుట్టూ 191 అడుగుల వెడల్పు, 29 అడుగుల లోతు గల అగడ్త(కందకం) నేటికి సైతం చూపరులను భయపెడుతోంది.

ప్రహరీ గోడ 3 కిలో మీటర్ల పొడవుతో నల్లరాళ్లతో 20 అడుగుల ఎత్తుతో నిర్మించబడింది. ఇందులో రాజభవనాలు, అంతఃపురాలు అనబడే ఐదు భవంతులు ఉన్నాయి. వీటికి టిప్పు సుల్తాన్ మహల్, హైదర్‌మహల్, భాషామహల్, బేగం మహల్, కాండీ మహల్ అని పేర్లు. టిప్పు సంబంధీకులు మొత్తం 1378 మంది ఈ భవంతుల్లోనే ఖైదీలుగా బంధించబడ్డారు. 1991 సంవత్సరం వరకు కలెక్టర్ కార్యాలయంగా భాషా మహల్ వినియోగంలో ఉంది. బేగం మహల్లో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ మ్యూజియం ఉంది. ఈ మ్యూజియంలో ఉత్తర తమిళనాడుకు సంబంధించిన వస్తువులు ప్రదర్శనకు ఉంచబడ్డాయి. ఇదే కోట ప్రాంగణంలో ప్రస్తుతం జిల్లా అటవీ శాఖ కార్యాలయం, మిలిటరీ కార్యాలయాలు, తాలూకా రెవెన్యూ కార్యాలయం, పర్యాటక శాఖ

కార్యాలయం, తిరువళ్లువర్ విశ్వవిద్యాలయం కార్యాలయాలు ఉన్నాయి. కందకంలో బోటింగ్ షికార్లను టూరిజం శాఖ నిర్వహిస్తోంది.

ఈ కోట ప్రత్యేకతలు

ఇందులో జలకందేశ్వరాలయం, జామా మసీదు, సెయింట్ జోన్స్ చర్చి ఒకే వరుసలో నిర్మించబడ్డాయి. ఈ విధంగా మత సామరస్యానికి ప్రత్యేకంగా కూడా వేలూరు కోట విలసిల్లుతోంది. వేలూరుకు సమీపంలోని ఆర్కాట్, వాలాజా, షోలింగర్ ప్రాంతాల్లో బ్రిటిష్ వారినెదిరించిన ముస్లిం నవాబుల గత కాలపు చిహ్నాలెన్నో ఉన్నాయి. పురాతత్వ శాఖ వేలూరు కోట విశిష్టతను ప్రజలకు తెలియజెప్పడంలో వైఫల్యం చెందింది. అయినప్పటికీ కాలం చింపివేసిన చారిత్రక సంఘటనలను ప్రజల హృదయంలో పునఃప్రతిష్ఠించాల్సిన అవసరం నేడు మరింత అవసరంగా ఉంది.

వేలూరు సిపాయిల తిరుగుబాటు - ద్విశత వార్షికోత్సవం

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో 1857వ సంవత్సరం జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా భావించడం జరుగుతోంది. ఈ సంగ్రామానికి 51 సం॥ మునుపే 1806 జులై 10న సరిగ్గా 200 సంవత్సరాలకు పూర్వం తమిళనాడులోని రాయవేలూరు కోటలో భారతీయ సిపాయిలు గావించిన తిరుగుబాటునే మన దేశ చరిత్రలో జరిగిన మొదటి స్వాతంత్ర్య సంగ్రామమని చెప్పడం సమంజసం!

వేలూరు కోటలో జరిగిన ఈ తిరుగుబాటును నాటి బ్రిటిష్ మిలిటరీ రక్తపుటేరుల్లో ముంచి నిర్దాక్షిణ్యంగా అణచివేసింది. సిపాయిలు, వేలూరు పౌరులు మూడు వేల మందికి పైగా కిరాతకంగా చంపబడ్డారు. 600 మంది అరెస్టు చేయబడి కఠిన శిక్షలకు గురిచేయబడ్డారు.

టిప్పుసుల్తాన్ అస్తమయం:- మైసూరు రాష్ట్రంలోని శ్రీరంగపట్నం రాజధానిగా దక్షిణాదిని పాలించిన టిప్పుసుల్తాన్ తన జీవితాంతం బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం నడిపారు. బ్రిటీషర్లు నమ్మక ద్రోహంతో టిప్పుసుల్తాన్‌ను 1791 మే నెలలో శ్రీరంగపట్నం యుద్ధంలో చంపివేశారు. ఆయన వారసులు, బంధువులు చివరి వరకు బ్రిటిష్ వారిని ఎలాగైనా దేశం నుండి తరిమేయాలని పలు రకాలుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు.

ఆనాటి ఫ్రెంచి నియంత నెపోలియన్ భారత దేశంపై దండెత్తి వచ్చి ఆంగ్లేయులను తరిమేస్తానని టిప్పుసుల్తాన్‌కు వాగ్దానం చేశారు. దీంతో భారతీయ సైనికులు ఉత్తేజం, ఉత్సాహం పొందారు. ఆ కాలంలో చెన్న రాజధానిలో 15 వేల బ్రిటిష్ సైనికులు, 30 వేల మంది భారతీయ సిపాయిలు ఉన్నారు. ఆంగ్లేయ సైనికాధికారులను చంపేస్తే భారతదేశం స్వతంత్ర దేశం అవుతుందని భారతీయ సైనికులు భావించారు.

వేలూరు కోట: ఆంగ్లేయ పాలకులు వేలూరు కోటను బహిరంగ చెరసాలగా ఉపయోగించడం ప్రారంభించారు. అందులో టిప్పుసుల్తాన్ కుమారులను, మనుమలను కూడా ఖైదు చేసి ఉంచారు. వేలూరు పట్టణంలో టిప్పుసుల్తాన్ బంధువులు మూడువేల మంది వరకు మైసూరు నుండి వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకొన్నారు. తమ నాయకుడు టిప్పుసుల్తాన్‌ను చంపిన తెల్ల దొరలపై పగ సాధించాలని వారందరూ కంకణం కట్టుకొన్నారు.

తిరుగుబాటు దారులు ముస్లిం ఫకీర్లుగా, హిందూ సాధువులుగా మారు వేషాలు ధరించి కర్నాటక, ఆంధ్ర, తమిళనాడు ప్రాంతాల్లో బ్రిటిష్ వ్యతిరేక ప్రచారం రహస్యంగా చేయనారంభించారు. వీధి నాటకాలు, తోలు బొమ్మలాటల వంటి కళారూపాల ద్వారా ప్రజల్లో స్వాతంత్ర్యేచ్ఛను పెంపొందించసాగారు. వేలూరు కోటలో టిప్పుసుల్తాన్ పెద్ద కొడుకు హైదరలి, ఇతర ఆరుగురు యువ రాజులను, వారి కుటుంబ సభ్యులను బంధించి ఉంచారు. కోటకు వెలుపల ఉన్న వారి బంధువులు అప్పుడప్పుడు కోట లోపలికి వెళ్లి వారిని కలుసుకోవడానికి బ్రిటిష్ అధికారులు అనుమతించారు. టిప్పుసుల్తాన్ వారసులు కోటలో ఉన్న అనేక వందల భారతీయ సిపాయిల మధ్య రహస్యంగా తిరిగి, తెల్లవారిపై తిరగబడమని ప్రోత్సహిస్తూ వచ్చారు. కోటకు వెలుపల ఉన్న వేలాది మంది వారి బంధువులు కూడా వేలూరుకు దగ్గరలో వున్న ఆర్కాటు, వాలాజా నవాబులను కూడా మళ్లీ గద్దెనెక్కించాలని ప్రయత్నాలు సాగించారు. ఇందుకోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెడతామని తిరుగుబాటుదారులు ప్రతిజ్ఞ చేశారు. తిరుగుబాటు జరిగిన జులై 10వ తేదికి ఒక రోజు ముందు కూడా కోట సైన్యాధికారి చెన్నపట్నంలో ఉన్న ఆంగ్లేయ గవర్నర్‌కు కోటలో ఎలాంటి సమస్యా లేదు - భారతీయ సిపాయిలు తమ విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నట్లు లేఖ రాశారు.

రెచ్చగొట్టే చర్యలు:- బ్రిటిష్ సైనికాధికారులు 1797 వ సంవత్సరం భారతీయ సిపాయిలు ధరించడానికి ఒక కొత్త "టోపి"ని అమలు లోకి తెచ్చారు. ఆ కొత్త టోపి పశువు చర్మంతో తయారు చేయబడ్డదనీ, పంది చర్మం కూడా వాడారనీ సిపాయిల మధ్య వదంతులు వ్యాపించాయి. అందువల్ల హిందూ ముస్లిం సిపాయిలు ఆ టోపీలను నిరాకరించి బ్రిటిష్ అధికారుల క్రమశిక్షణ చర్యలకు గురయ్యారు! వారిని నేరస్తులుగా న్యాయస్థానంలో హాజరు పరచినప్పుడు తమ మత విశ్వాసాలకు వ్యతిరేకమైన ఆ టోపీలను ధరించడం కన్నా ప్రాణాలు వదిలేయడానికి సిద్ధం అని ప్రకటించడంతో





బ్రిటిష్ అధికారులు దిగ్భ్రాంతి చెందారు.

ఇదే కాక హిందువులు నుదిటిపై నామాలు, విభూతి రేఖలు ధరించ రాదనీ ముస్లిం సిపాయిలు గడ్డం పెంచుకో రాదని కూడా ఆంగ్లేయ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ చర్యలన్నీ భారతీయ సిపాయిల్లో బ్రిటిష్ అధికారుల పట్ల తీవ్ర ఆగ్రహానికి దారి తీసాయి. మన సిపాయిల్లో తిరుగుబాటు తత్వాన్ని పెంచి పోషించాయి.

సిపాయిల తిరుగుబాటు:- తిరుగుబాటు దళపతులుగా సైన్యంలో సుబేదార్లయిన నూరు మహమ్మద్, షేక్ హుస్సేన్, షేక్ కాసీం, షేక్ ఖాదర్ తదితరులు, బాధ్యతలు స్వీకరించారు, వీరందరూ మరికొందరు పాళేగాళ్లతో కలిసి తిరుగుబాటుకు ముందు రోజు కోట లోపల టిప్పుసుల్తాన్ యువరాజులను కలిసి చర్చించుకొన్నారు. అందరూ ఒక్కటై బ్రిటిష్ వారిని తరిమి కొట్టాలని ప్రతిజ్ఞ చేశారు. 1806 జూలై 10 వేకువ జామున 2 గం॥ల సమయంలో వేలూరు కోటలో భారతీయ సిపాయిల తిరుగుబాటు ప్రారంభం అయ్యింది. కోట లోపల బ్రిటిష్ సైన్యానికి చెందిన 69వ బెటాలియన్, 23వ బెటాలియన్‌కు చెందిన 6 కంపెనీల సైనికులు, సైన్యాధికారులు మొత్తం ఐదు వందల మంది తెల్ల సైనికులు ఉన్నారు. భారతీయ సిపాయిలు 1500 మంది వున్నారు. మన సిపాయిలు అందరూ కదంతొక్కుతూ బ్రిటిష్ సైనికులు వున్న మహల్‌కు వెళ్లి వారిపై తుపాకులతో దాడి చేశారు. వందలాది మంది తెల్ల సైనికులు చనిపోగా ఇద్దరు ఆంగ్లేయ సైనికాధికారులు తప్పించుకొని పారిపోయారు. మన సిపాయిలు ఫిరంగులతో సైతం తెల్ల సైనికులపై దాడి చేశారు. కోట సైన్యాధికారి బాంకోడ్, 23వ బెటాలియన్ అధికారి విల్సన్ చంపబడ్డారు. 69వ బెటాలియన్ దళపతి సెయింట్ జాన్లీ నరికివేయబడ్డాడు!

తెల్లవారిని వెదికి, వెదికి మన సైనికులు వేటాడి వధించారు. ఉదయం 5.00 గం॥ల కల్లా వేలూరు కోటను పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు.

టిప్పుసుల్తాన్ వారసులు మన సిపాయిలకందరికీ మిఠాయిలు పంచిపెట్టి విజయోత్సాహం చేసుకొన్నారు. టిప్పు యువరాజుల్లో ఒకడైన మైసుద్దీన్ కోటపైన తన తండ్రి పతాకమైన పులి పతాకాన్ని ఎగురవేశాడు. యూనియన్ జాక్-బ్రిటిష్ రాచరిక జండాను చింపివేసి నాశనం చేశారు. సిపాయిలు విజయ దుందుభులు మోగిస్తూ పతాక వందనం చేసి టిప్పు పెద్ద కొడుకు హైదరలిని తమ నాయకుడిగా ప్రకటించారు.

పంథా తప్పిన పోరాటం: వేలూరు తిరుగుబాటు జయప్రదంగా ముగిసే సమయంలో అది దిశ మారడంతో పరిస్థితులు మారాయి. యువరాజులు, సేవకులు, తిరుగుబాటు సైన్యానికి చెందిన పలువురు, కోటలో ఉన్న ప్రభుత్వ ఖజానాను పగులగొట్టి దోచుకోవడం ప్రారంభించారు. ఈ విషయం గ్రహించిన మిగిలిన సిపాయిలు సైతం ఈ 'కార్యక్రమం'లో పాలు పంచుకొన్నారు. దారి తప్పిన సిపాయిలు దోచుకొన్న సొమ్ముతో కోటను విడిచి పోవడం ప్రారంభించారు. కోటకు వెలుపల ఉన్న పట్టణ పౌరులు కొందరు సైతం ఖాజానా దోపిడీలో పాల్గొన్నారు. మొత్తం పరిస్థితి అదుపు తప్పింది. ఇందువల్ల హైదరలి తిరుగుబాటుకు నాయకత్వం వహించలేక పోయాడు. తిరుగుబాటు వార్త తెల్లవారే లోపే చెన్నపట్నంలో ఉన్న బ్రిటిష్ సైనికాధికారులందరికీ చేరింది.

తిరుగుబాటుకును అణిచివేసిన బ్రిటిష్ సైన్యం

జూలై 10వ తేదీన 9 గం॥లకు ఆంగ్లేయుల అశ్విక దళం కల్నల్ లెస్పి ఆధ్వర్యంలో వేలూరు కోటను చుట్టుముట్టింది. అప్పటికే కొల్లగొట్టిన సొమ్ముతో సిపాయిలు కోటను వదలి పారిపోయారు. దాంతో తెల్లదొరల అశ్విక దళం ఎటువంటి ప్రతి ఘటనా లేకుండానే కోటలోకి ప్రవేశించింది. బ్రిటిష్ సైనికులు కనబడ్డ భారతీయులందరినీ పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపారు. ఆ విధంగా సిపాయిలు, సాధారణ పౌరులు సుమారు మూడు వేలమందిని బ్రిటిష్ సైనం పొట్టన పెట్టుకుంది. ఈ సంఘటనతో స్వాతంత్రం అనే ఒక స్వప్నం చేజారి పోయింది. కొన ఊపిరితో ఉన్న వారిని, గాయపడ్డ వందలాది సైనికులను, పౌరులను, బ్రిటిష్ సైన్యం కోట చుట్టు ఉన్న కందకంలోని మొసళ్లకు ఆహారంగా పడవేశారు. తప్పించుకు పారిపోయిన ఆరు వందల మందిని తిరిగి అరెస్ట్ చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం అందరికీ కఠోర శిక్షలు విధించింది. వేలూరు తిరుగుబాటు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒక పెద్ద కదుపుకు గురిచేసింది. లండన్ పార్లమెంట్‌లో దీని ప్రతి ధ్వనులు వినిపించాయి. చెన్నపట్నం గవర్నర్‌ను, ప్రధాన సైనికాధికారి బ్రిటిష్ ప్రభుత్వం డిస్మిస్ చేసింది.

వేలూరు తిరుగుబాటు పరాజయం పాలైనా భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఈ తిరుగుబాటుకు ఒక విశిష్ట స్థానం ఉంది! ఆ తిరుగుబాటు ధ్యేయాన్ని మరచి దోపిడి పరిస్థితులకు దారి తీసినప్పటికీ అందులో ప్రాణాలు కోల్పోయిన వేలాది భారతీయులను మనం మరువలేము. ఆ తిరుగుబాటు జరిగి నేటికి 200 సంవత్సరాలు అయినప్పటికీ చరిత్ర పుటల్లో, మన హృదయాల్లో జ్వలిస్తూనే వుంటుంది.



ఆరోగ్యం

వేదగిరి రాంబాబు

ఈ బతుకెంత దుర్భరం



అది లక్డీకాపూల్‌లోని గ్లోబల్ లైఫ్‌స్టైల్ కార్యాలయం. దాదాపు 35 సంవత్సరాల యువకుడక్కడ అటెండరుగా పనిచేస్తాడు. అతని పేరు రమేష్. వడిలిపోయిన వంకాయలా ఉంటాడు. సన్నగా దగ్గుతూ ఉంటాడు. కొంచెం దూరం నడిస్తేచాలు... ఆయాసంతో చతికిలబడతాడు. నీరసానికి నిదర్శనమితడేనేమో అనిపిస్తుందతణ్ని చూస్తే. తిన్న పదార్థాలన్నీ వాంతి చేసుకునేవాడు. రాత్రంతా పడుకోలేకపోయేవాడు. కారణం నిద్రపట్టకపోవడం. అందరూ హాయిగా నిద్రపోతుంటే... అతను మాత్రం కూర్చునేఉండేవాడు. 'ఛీ... ఈ బతుకెంత దుర్భరం. ఇలా చస్తూ బతకడం కంటే ఒకే సారి చావడం మేలు' అనుకున్న రాత్రులూ ఉన్నాయతనికి.

ఈ నీరసానికి కారణమేంటో రమేష్‌కు అర్థంకాలేదు. తెలుసుకుందామని ఓసారి గ్లోబల్ ఆసుపత్రికొచ్చాడు. డాక్టర్ అతణ్ని పరీక్షించారు. గుండె పూర్తిగా పాడైపోయిందన్నారు. గుండెమార్పిడి ఒక్కటే మార్గమని సూచించారు. కానీ గుండెను దానంచేసేవారెవరుంటారు? ఇదే ప్రశ్న డాక్టరునడిగాడు రమేష్. ఎవరైనా బ్రెయిన్ డెత్ అయినవారి గుండె లభించాలి. డాక్టరు సమాధానం విని మౌనాన్నాశ్రయించాడు రమేష్.

"గుండె మార్పిడి చేయించుకోవడమేంటే మాటలా? ఒకవేళ గుండె లభించినా శస్త్రచికిత్స చేయించుకునేందుకు డబ్బుండాలిగా. తన దగ్గరంత డబ్బెక్కడిది? ఇక తన బతుకింతే. బతికినంతకాలం ఇలా వెళ్లదీసి, చివరికి చావాల్సిందే..." అనుకుంటూ నిరాశతో రమేష్ ఇంటికెళ్లిపోయాడు.

సరిగ్గా ఆ రోజే ఊహాకందని విధంగా... ఓ సంఘటన సంభవించింది. ఆ అర్ధరాత్రి... ఓ వ్యక్తి యాక్సిడెంటుకు గురయ్యాడు. బ్రెయిన్ డెత్ చెందాడు. అవయవ దానానికి అతని బంధువులు అంగీకరించారు. అతని గుండె రమేష్‌కు సరిపోతుందని డాక్టర్ గుర్తించాడు. రమేష్‌ను అప్పటికప్పుడు గ్లోబల్ ఆసుపత్రికి రప్పించారు. గుండెమార్పిడి చికిత్స చేయించుకోవాలని సూచించారు. "మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకోవడానికి నా దగ్గర పైసలు లేవు" అని రమేష్ బాధపడ్డాడు.

గ్లోబల్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రంగంలోకి దిగారు. రమేష్ బాధ్యతను తాను తీసుకున్నారు. అతనికి ఉచితంగా శస్త్రచికిత్స చేయాలనీ, జీవితాంతం అవసరమైన మందులను ఎటువంటి ఫీజూ తీసుకోకుండా పంపిణీ చేయాలనీ నిశ్చయించారు.

ఆరోజు... రమేష్‌కు గుండెమార్పిడి చికిత్స చేశారు. శస్త్రచికిత్స దిగ్విజయంగా పూర్తయింది. అతనికి పునర్జన్మ లభించింది. పూర్తి ఆరోగ్యవంతుడయ్యాడు. అతణ్ణి చూసినవారెవరూ ఇప్పుడు అతని గుండె మార్పిడిచేశారంటే నమ్మరు. నమ్మలేరు. అంత చలాకీగా తయారయ్యాడు. నూతనోత్సాహంతో పనిచేస్తున్నాడు. పునర్జన్మనిచ్చిన ఆ దాతను రమేషేకాదు, యావత్ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరు. ఎందుకంటే మన రాష్ట్రంలో మొదటిసారి జరిగిన గుండె మార్పిడి శస్త్రచికిత్స ఇదే! వైద్య చరిత్రపుటలలో ఓ ప్రత్యేక సంఘటనగా నిలిచిపోయింది. ✻

కథ

నాగభూషణాచార్యులు

"బాధామయ జీవితాల్ని చిత్రించిన కళాకారులు కూడా తమ చిత్రాల్లో ఒకింత రొమాన్స్‌ను టచ్ చేయడం నాకు తెలుసు. మరి మీ చిత్రాల్లో ఎక్కడా రొమాన్స్ కన్పడదు. ఇంతటి సీరియస్‌నెస్‌కూ, మీ వ్యక్తిగత జీవితానికీ ఏమైనా సంబంధముందా?" ముంబాయి దూరదర్శన్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్న పదే పదే గుర్తొస్తోంది.

పెద్దగా శబ్దం చేసుకుంటూ ఓ దట్టమైన అడవిగుండా పోతోంది రైలు. పట్టాలకు సమీపంలోనే పెద్దపెద్ద చెట్లు కొమ్మల్ని పరచుకుని నిలబడ్డాయి. వెన్నెల జగమంతా వ్యాపించింది. ఆ దృశ్యాలేవీ అతణ్ణి ప్రభావితం చేయలేకపోయాయి. అతని కళ్లు శూన్యంలోకి చూస్తున్నాయి. ఆమెను మరచిపోయేందుకే కదా తను కళాకారుల సమాఖ్యలో చేరాడు. అవిరళంగా కృషిచేశాడు. తన రోజూవారి జీవితాన్ని యాంత్రికంగా మార్చుకున్నాడు. మానవ సహజాలైన సుఖదుఃఖాలను దరిరానీయలేదు. లేకపోతే గత జీవితపు అనుభూతులను తలచుకుంటూ తన మనసు అనుక్షణం తపించదూ?!

ఆ శ్రమ ఫలితంగానే తను అనతికాలంలోనే ఉపాధ్యక్ష బాధ్యతలు స్వీకరించాల్సివచ్చింది. దాంతో ఇతర సంస్థల సమావేశాలకూ వక్తగా వెళ్ళాల్సొస్తోంది. అందులో భాగంగానే ఈ ముంబాయి ట్రిప్. ఏర్పాటుచేసిన బహిరంగ సభ విజయవంతంగా ముగిసింది. అందులో వక్తగా పాల్గొన్నాడు. నిర్మాణాత్మంగా ప్రసంగించాడు. సభికుల మన్ననలందుకున్నాడు. బయల్దేరడానికి టికెట్టు బుక్ చేసుకున్నాడు. చివరి నిమిషంలో ప్రయాణాన్ని వాయిదా వేసుకోవలసొచ్చింది. కారణం, కులభూషణ్ స్వయంగా ఫోన్‌చేయడమే. అతను... ముంబాయి దూరదర్శన్ కేంద్రడైరెక్టర్. తనను ఇంటర్వ్యూ చేయడానికి సమయమివ్వాలని కోరాడు. మన్నించక తప్పలేదు. ఫలితంగా ప్రయాణం ఒకరోజు వాయిదా పడింది. ఆ ఇంటర్వ్యూ తన పెయింటింగులకే పరిమితమైతే తనలో ఇంత అలజడి కలిగేది కాదు. కానీ కులభూషణ్ తన వ్యక్తిగత జీవితాన్ని, అందులోనూ రహస్యంగా ఉంచుకున్న సున్నిత పొరల్లోని అంశాల్ని స్పృశించాడు. మానుతున్న గాయాల్ని కెలికాడు.

విసుగ్గా లేచాడు తేజోమూర్తి. బోగీలో జనం పల్చగా ఉన్నారు. తన కంపార్టుమెంట్లో అయితే ఎవ్వరూ లేరు. అటూ ఇటూ పచార్లు చెయ్యసాగాడు. టి.సి అటు వైపొచ్చాడు. లైటు తీద్దామనుకున్నాడు. ఇంకా మేళకువగానే ఉన్న అతనివైపు పరిశీలనగా చూస్తూ అలాగే వెళ్లిపోయాడు. పక్క కంపార్టుమెంట్లో అప్పర్‌బెర్త్‌లో పడుకున్నాడో ముసలి ఆసామి. నిద్ర రాక తన్నుకుంటున్నాడు. రెండుమూడుసార్లు ముసుగు తీసి అతని వంక చూశాడు. తిరిగి ముసుగుతన్ని నిద్రపోతున్నట్లు నటిస్తున్నాడు. పెద్దగా శబ్దంచేసుకుంటూ పోతోంది రైలు.

మళ్లీ గుర్తొచ్చింది ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్న. అవును. తన మనసు పొరల్లోని సున్నితమైన ఆ అంశాన్ని తాకే హక్కు ఆయనకెక్కడిది? నిజానికి సీరియస్‌నెస్ అనేది కావాలని తను తెచ్చిపెట్టుకున్నదా? అది తనకు పుట్టుకతోనే వచ్చిన ఒక అవసరం. సమస్యల్లోనే పుట్టాడు తను. వాటిల్లోనే పెరిగాడు! బాల్యం లేదు తనకు. విద్యార్జనకు దాన్ని పెట్టుబడిగా పెట్టాడు. మరి తన చిత్రాల్లో సీరియస్‌నెస్ గాక ఇంకోటి... మరోటి... ఎందుకుంటాయి? అదే చెప్పాడాయనకు వేరే మాటల్లో.

ఆయన సానుభూతిగా తల పంకించాడు గానీ, తన ఇంటర్వ్యూను రక్తి కట్టించేందుకు వేరే రంగాన్ని సిద్ధం చేసుకుంటున్నట్లు కొద్దిసేపటి తర్వాతగానీ తెలియలేదు.

"మీ వయసు?"

తన కచ్చితమైన డేటాఫ్ బర్త్ ఏమిటో తనకే తెలీదు. అయినా నెరుస్తున్న జుట్టే చెబుతోంది కదా తన వయసును. సుమారుగా చెప్పాడు.

"పెళ్ళయిందా? పిల్లలెందరు? వాళ్లేం చదువుతున్నారు?"

ప్రశ్న వెంట ప్రశ్న వస్తోంది. వీటికేం జవాబు చెప్పాలి? అసలు వివాహమే లేనిదే... పిల్లల సంఖ్య, వాళ్ల చదువు అన్న ప్రశ్నలే ఉత్పన్నం కావు. ఆ ప్రశ్నలాయన ఎందుకడిగిందీ కొద్దిగా అర్థమయింది. వివాహం చేసుకోనందువల్లే తన పెయింటింగ్స్ సీరియస్‌గా ఉంటాయని ప్రేక్షకులు భావించాలా? అసలది వాస్తవమా? వ్యక్తిగత జీవితంలోని సుఖదుఃఖాలే కళలో ప్రతిబింబిస్తాయా? మౌనంగా ఉండిపోయాడు తను.

"ఏంలేదు, ఈ ప్రశ్నలడగడానికి కారణమేమంటే మీలాంటి ప్రతిభావంతులైన కళాకారులు ప్రజోద్యమాలకూ, సమస్యలకూ పరిమితమైతే కళాపరిధి కుంచించుకుపోతుంది. కళాపరిపూర్ణత సాధించాలంటే రొమాన్స్ సహాయపడుతుందని నా ఉద్దేశం. అప్పుడు జీవితంలోని అన్ని పార్శ్వాలకూ

ది ఇంటర్వ్యూ

సంబంధించిన ఉత్తమ కళాఖండాలు మీ ద్వారా వెలుగుచూస్తాయనే సామాజిక స్వార్థంతోనే ఈ ప్రశ్నలడిగాను" ఇంటర్వ్యూ చేసే వ్యక్తే తాను ఆ ప్రశ్నలడగడాన్ని సమర్థించుకుంటున్నాడు.

కళాకారుడిని ఇరుకునపెట్టడం విమర్శకులకు పెద్ద కష్టమైన పనేం కాదు. అందులోనూ విమర్శనారంగంలో అగ్రగణ్యులైనవారికి అసలు కష్టం కాదు. విమర్శకుడు తన విమర్శను కళకు పరిమితం చేస్తే పర్వాలేదు. కొందరు కళాకారుడి వ్యక్తిగత జీవితాన్ని విమర్శ పరిధిలోకి చేర్చాలని చూస్తారు. దాంతో తాము చెప్పదల్చుకున్న విషయాన్ని అడ్డదారిలో బలపరుచుకోవాలని చూస్తారు. అటువంటి విమర్శకుణ్ణి ఇరుకునపెట్టే అరుదైన అవకాశం లభించిందనుకుని తన వాదనను ఇలా సాగించాడు.

"సార్, ఒక సమస్య సమాజంలోని వివిధ వ్యక్తులకు వివిధ రకాలుగా కనిపించొచ్చు. ఎక్కువమందికి ఎలా కనిపిస్తుందో దాన్నే కళాకారుడు ప్రామాణికంగా తీసుకుంటాడు. ఉదాహరణకు నేటి గ్లోబలైజేషన్ సమస్యనే తీసుకోండి. దీనివల్ల సమాజంలోని కొద్దిమంది వ్యక్తులు చాలా లాభపడ్డారు. ఉన్నతవర్గాలకు ముఖ్యంగా పారిశ్రామిక వర్గాలకూ, మధ్యతరగతిలోని ఒక సెక్షనుకూ అది గొప్పమేలు చేకూర్చింది. వాళ్లంతా దీన్ని ఆకాశానికెత్తుతున్నారు. కానీ అది వాస్తవమా? దానివల్ల నష్టపోతున్నవారి సంగతేమిటి? మీడియా పలుకుబడి వున్నవారి మాటలనే తీసుకుని ప్రచారంచేస్తోంది. కళాకారుడలా చెయ్యగలడా? దానివల్ల కలిగే కష్టాలను కళ ద్వారా అతను వివరిస్తాడు. ఒకవేళ ఆ కళాకారుడు కోటీశ్వరుణ్ణే ప్రాతిపదికగా తీసుకుని గ్లోబలైజేషన్ని కీర్తిస్తే కళాత్మక విలువకు అతడు తిలోదకాలిచ్చినట్లే. ఇందులో కళాకారుడి వ్యక్తిగత అనుభూతులకు తావులేదు. అంటే ఆత్మాశ్రయానికి అవకాశం లేదు. కనుక మీరు చెప్పినట్లు సొంత అనుభూతుల ఆధారంగా కళ ఉంటుందని చెప్పలేం. అందుకే మీ ప్రశ్నకు జవాబివ్వడం అవసరమని నాకనిపించట్లేదు"

అంతటి గొప్ప విమర్శకుడు నా సమాధానం విని నివ్వెరపోయాడు. అయినా అనుభవజ్ఞుడైనందున, తన భావాలు బహిర్గతం కాకుండా జాగ్రత్తపడ్డాడు. నావంక ప్రశంసాత్మకంగా చూస్తూ చిరునవ్వు నవ్వాడు. ఆ తర్వాత అటువంటి ప్రశ్నల్ని వదిలేసి ఉద్యమం గురించీ, అందులో నా ఇన్వాల్వ్‌మెంటు గురించీ, భవిష్యత్ కార్యక్రమాల్ని గురించీ ప్రశ్నలడిగి ఇంటర్వ్యూ ముగించాడు కులభూషణ్.

ఆ ఇంటర్వ్యూ దూరదర్శన్‌లో ప్రసారమయింది. హోటల్ రూమ్‌లో కూర్చుని అన్యమనస్కంగానే ఆ కార్యక్రమాన్ని చూశాను. అసలా ఇంటర్వ్యూకు అంగీకరించడంద్వారా తాను పొరపాటు చేశాడా? అయినా ఎంతకాలం గుండెల్లో దాచుకోగలడు ఆ బడబాగ్నిని? ఎప్పుడో ఒకప్పుడు ఇటువంటి సందర్భాలు ఎదురుకాక మానవు. దానికి వారిని నిందించి ప్రయోజనమేంటి? ఒక్కో సంఘటనా కళ్లకు కట్టినట్లు కనబడుతూంటే, కళ్ళు గట్టిగా మూసుకుని నిద్రపోయేందుకు ఉపక్రమించాడు. ఊఁ... హుఁ... మరచిపోదామని ఎంతగా ప్రయత్నిస్తే అంతగా ఆమె జ్ఞాపకాలు చుట్టుముడుతున్నాయి. ఇంకెక్కడి నిద్ర?!

***

కాలేజీ రజతోత్సవాల్లో తానిచ్చిన ఉపన్యాసాన్ని ఖండించిందామె. తన దగ్గరున్న లైబ్రరీ పుస్తకాన్ని పనిగట్టుకుని మరీ తీసుకుని పారేశానని చెప్పింది. ప్రిన్సిపాల్ తనను సస్పెండ్ చేశాడు. తను కాలేజీయే మానేద్దామనుకున్నాడు. విద్యార్థులంతా స్ట్రైక్ చేయడంతో సస్పెన్షన్ రద్దయింది. ఈ సంఘటనలన్నింటి వెనుకా ఆమే ఉన్నదని తనకు తెలియదు. చదువు పూర్తయ్యాక తమ కంపెనీలోనే ఆర్టిస్ట్ కమ్ రిప్రజెంటేటివ్ ఉద్యోగం తనకొచ్చేలా చేసింది. ఆ తరువాత ఆమెతో పెరిగిన సాన్నిహిత్యం... ఆమెపట్ల తనలో కలిగిన ద్వేషాన్ని తొలగించింది. దాని స్థానంలో ప్రేమ చోటుచేసుకుంది. అంతేనా? లారీ యాక్సిడెంట్‌లో చనిపోవలసినవాడే. అలాంటిది ఆమె కారణంగా బతికి బయటపడ్డాడు. ఇంతగా ఆమెకు చేరువైనా, ఆమె తండ్రి చేసిన మోసాలు తెలుసుకుని సహించలేకపోయాడు. ఆయన తన కుటుంబానికి చేసిన ద్రోహం క్రమంగా బయటపడింది. ఆమెకు దూరమయ్యాడు. చివరికి, రాజమండ్రినుంచి పారిపోయి వచ్చేశాడు కదా తను.

ఎడారిలాంటి తన జీవితం ఆమె సాన్నిహిత్యంలో నందనవనమవుతుందని ఆశించాడు. భయంకరమైన ఒంటరితనంతో విసుగెత్తిపోయిన తనకు జీవితాంతం ఆమె తోడుంటుందని సంతోషించాడు. తన ఆశలు, సంతోషాలు అన్నీ భగ్నమయ్యాయి. దీనికి కారణమెవరు? తనే. అవును తనే చేతులారా చేసుకున్నాడు. తన జీవితాన్ని నాశనం చేసుకున్నాడు. కనీసం ఆమె అయినా మరోవ్యక్తితో జీవితం పంచుకుని సుఖపడుతుందని భావించాడు. తన భావన సరైనదేనా?; సరైనదైతే తనూ మరో

స్త్రీతో జీవితాన్ని పంచుకుని సుఖపడొచ్చుగా! అకస్మాత్తుగా అతనికో కవిత గుర్తుకొచ్చింది. మాతృత్వమంటే అమితంగా ఇష్టపడే ఓ కవయిత్రి బిడ్డను కనాలనుకుంటుంది. కానీ పెళ్లి చేసుకుని కంటే, ఆ బిడ్డపై భర్తకే అధికారముంటుందని పెళ్లాడకుండానే కంటానంటుంది. అలా కనడం కోసం ఏ మగాడైనా ఫర్వాలేదంటుంది.

అయితే ప్రేమనేది ఒక వెనుకబాటు భావనేనా? కేవలం సెక్స్ సుఖం మాత్రమే వాస్తవమా? అవసరాన్నిబట్టే ప్రేమలు ఏర్పడతాయా? ప్రేమ ఒకరికే పరిమితమనుకోవడం భ్రమేనా? ఒకరిపై ఉన్న ప్రేమను మరచిపోయి, మరొకర్ని ప్రేమించి సుఖపడలేమా? ప్రేమనొక బూర్జువా భావనగా పరిగణించాలా?

ఛీ... ఏమిటీ ఆలోచనలు? తనను తానే విసుక్కున్నాడు. ప్రేమనేది మానవ సహజ లక్షణం. కొందరిలో ప్రేమ భావనలు ఏర్పడకపోవచ్చు. అది పెరిగిన వాతావరణాన్నిబట్టీ, పరిసరాలనుబట్టీ ఉంటుంది. లేదా దాన్ని గుర్తించకపోవచ్చు. అది వేరే విషయం. అసలు ప్రేమే బూటకమంటే మట్టుకు వారు అబద్ధమన్నా చెబుతుండాలి, లేదా వాంఛల్ని తీర్చుకోవడం కోసమైనా కావాలి. అసలు స్త్రీ పురుషులను కలిపి ఉంచడానికి ప్రేమ ప్రధాన సూత్రంగా పనిచేస్తుందని మార్క్సిస్టు మహోపాధ్యాయుడు ఎంగెల్స్ కుటుంబంమీద చారిత్రకంగా పరిశోధనచేసి ఎప్పుడో చెప్పాడు కదా!

అనవసరమైన ఆలోచనల్నుంచి తప్పుకోవడానికి రైల్వేబుక్‌స్టాల్‌లో కొన్న ఓ ఆంగ్ల పత్రిక తీసి పేజీలు తిరగేయసాగాడు. మధ్యపేజీల్లో తనకు పరిచయమైన బొమ్మలు కొన్ని కనిపించాయి. పేజీలు తిప్పెయ్యబోయాడుగానీ, ఎందుకో వాటిని పరిశీలనగా చూశాడు. ఆ బొమ్మలు తను గీసినవే. బొంబాయి ప్రదర్శనలో ఉంచిన కొన్ని చిత్రాలవి.

నేడు దేశవ్యాప్తంగా మంచి పెయింటర్‌గా ప్రసిద్ధికెక్కాడతను. అతితక్కువ సమయంలో ఎక్కువపేరు సంపాదించాడతను. ఎన్నో విజయాలు సాధించాడు. ఆయా ప్రజాసమస్యలపై తను గీసిన చిత్రాలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా ముద్రించబడ్డాయి. సాటి ప్రజానీకంలో ఆ సమస్యలపట్ల సానుభూతి సంపాదించడానికి తోడ్పడ్డాయి. ఆ సమస్యకు కారణభూతమైన ప్రభుత్వాధినేతల్లో, పాలకవర్గాల్లో దడ పుట్టించాయి. ఎన్నో విజయాలు సాధించాడు. కానీ జీవితంలో ఓడిపోయాడు. అయితే తనకింత పేరు రావడానికి కేవలం తన ప్రతిభ ఒక్కటే కారణంకాదు. కమిట్‌మెంట్ కూడా అందుకు ఎంతో దోహదం చేసింది. ఆ కమిట్‌మెంటే లేకపోతే తన చిత్రాలు మరోవిధంగా ఉండేవి. డబ్బు సంపాదించిపెట్టినా, ప్రజల హృదయాల్ని మాత్రం గెలవగలిగేవికాదు!

కిటికీ తెరచి, లైటు ఆర్పి పుస్తకం మూసేశాడు. కిటికీలోంచి వెన్నెల్లో అడవిలా కనిపించే నిశ్శబ్ద సౌందర్యాన్ని కళ్లు విచ్చుకుని చూడసాగాడు. బలవంతంగా మనసులోని ఆలోచనల్ని మళ్లించడానికి ప్రయత్నించాడు. ఈనాడు తను ఒక వక్త మాత్రమే కాదు. సమాజంలోని కొంతమంది ఆలోచనల్నైనా ప్రభావితం చేయగలిగే ఒక శక్తి. వ్యక్తిగత ఆలోచనలు, అనుభూతులకు పరిమితమై, తనలోని ఈ శక్తిని బలహీనంపరిచే హక్కు తనకు లేదు.

క్రమంగా మనసులోని అలజడినుండి ఆలోచనల్ని బలవంతంగా మళ్లించి, తన సంస్థ చేపట్టిన కొత్త కార్యక్రమంలో ఏ పద్ధతులు అనుసరిస్తే మంచిదాని తర్కించుకోసాగాడతను.

ఏదో స్టేషనొస్తున్నట్లుంది... రైలు వేగం క్రమంగా తగ్గిపోసాగింది. క్రమంగా మూతబడుతున్న కళ్లతో నిద్రాదేవి ఒడిలోకి జారిపోయాడు. *

మనమూ - మన నమ్మకాలు

పి జ్యోతి

కారణం

“అమ్మా, చాలా తలనొప్పిగా ఉంది” అంటూ స్కూలునుండి రాగానే బ్యాగ్ విసిరేసి సోఫాలో వాలిపోయింది పదేళ్ల నిషా.

పొద్దునెంతో హుషారుగా స్కూలుకెళ్లిన నిషా ఇపుడు నీరసంగా వచ్చిందేవిటా అని తల్లడిల్లిపోయింది పావని. కూతురలా బాధపడడం చూడలేకపోయింది తల్లిమనసు. పాప కాళ్లకున్న బూట్లు, సాక్సు తీసేసి వాష్‌బేసిన్ వద్దకు తీసుకెళ్లి చన్నీళ్లతో ముఖం కడిగింది.

“నాన్నా! హార్లిక్స్ కలిపిన పాలు కాసిని తేనా? గోరువెచ్చటిపాలు గొంతులోపడితే తలనొప్పి ఇట్టే తగ్గిపోతుంది” అంది పావని లాలనగా.

“అబ్బా! ఇప్పుడు నాకేం వద్దు” అంది విసుగ్గా.

“అలా అంటే ఎలా చెప్పు. కొంచెం అయినా తాగమ్మా” బతిమాలింది పావని.

“ఏవిటమ్మా! పావనీ! దానికెంత బాధగా ఉందో ఏమో. ఎందుకలా బలవంతం చేస్తావు? దానికి తాగాలనిపిస్తే తాగుతుందిగా. బలవంతంగా తాగిస్తే వాంతి చేసేసుకుంటుంది. అంతకంటే కళ్ళుమూసుకు పడుకుంటే నెమ్మదిగా తగ్గిపోతుంది” అంది పావని తల్లి సుభద్రమ్మ.

“ఊరుకోమ్మా... ఖాళీ కడుపుతో పడుకుంటే తగ్గకపోగా మరీ ఎక్కువౌతుంది” చిరాగ్గా అంది పావని.

“నిషా... నువ్వు ఏమీ తినను, తాగను అంటే పద హాస్పిటలుకెళ్దాం” అంది పావని. అలా అంటేనయినా పాప మాట వింటుందని.

“ఊహూ! నేనెక్కడికీ రాను”

“పావనీ, చిన్న విషయానికి ఇంత ఆర్భాటం దేనికి? అదివాళ స్కూలుకు యూనిఫాం అక్కర్లేదని సివిల్ డ్రెస్ వేసుకెళ్ళింది. ఏదో తెలుసా, పండక్కి కొన్న కొత్త డ్రెస్... ఇంకేముంది, స్కూల్లో అందరి కళ్లూ దానిమీదే పడుంటాయి. దాంతో దిష్టితగిలుంటుంది. కాస్త ఉప్పుతిప్పావంటే తగ్గిపోతుంది” అంది సుభద్రమ్మ చేతులు తిప్పుతూ.

“పోమ్మా నీకింకా పూర్వపు చాదస్తం వదల్లేదు. ఈ రోజుల్లో దిష్టి ఏవిటి? మంత్రాలకు చింతకాయలు రాలతాయా చెప్పు? నీ పిచ్చికానీ”

“నా మాటలు నీకిప్పుడు చోద్యంగా అనిపిస్తున్నాయి. కానీ నీ చిన్నప్పుడు నీకెన్నిసార్లు దిష్టితీశానో తెలుసా?”

ఇక తల్లితో రెట్టించడం ఎందుకులెమ్మనుకున్న పావని కూతురితో “నిషా, నువ్వసలు మధ్యాహ్నం భోజనం చేశావా?” అనడిగింది.

“చేయలేదు. ఛఛ.. అసలా కంపుకొట్టే క్యాబేజ్ కూర పెడితే నేను తిననని తెలుసుగా” చెప్పింది ఆముదం తాగిన ముఖం పెట్టి.

పావని లంచ్‌బాక్సు తెరిచి చూస్తే పెట్టినన్నం పెట్టినట్లే వుంది. అసలు సంగతి ఇదన్నమాట, మధ్యాహ్నం తిండి తినకపోవడమే తలనొప్పికి కారణమనుకుని తల పంకించింది. వెంటనే పాలు వేడిచేసి హార్లిక్స్ కలిపి నిషాచేత బలవంతంగా తాగించింది. ఓ అరగంట గడిచేసరికి హుషారుగా లేచింది నిషా.

“ఏమ్మా, తలనొప్పి తగ్గిందా?” అడిగింది పావని.

“ఓ.. ఇప్పుడు ఆకలేస్తోంది. తినడానికేదైనా పెట్టు” అంది సంతోషంగా.

“అమ్మా, చూశావా దాని తలనొప్పికి కారణం దిష్టి కాదు, గిష్టి కాదు. కేవలం తిండి తినకపోవడమే”

“నిజమేననిపిస్తోంది” మెల్లగా అంది సుభద్రమ్మ.

“దేనికైనా కాస్త ఆలోచన వుండాలమ్మా. అదేం లేకుండా దిష్టి, గోంగూర అంటూ పిచ్చి నమ్మకాలు పెంచుకుంటే ఎలా? ఇదంటే చిన్న విషయమనుకో... ఇవే ముదిరిపోతే కష్టం” అంది పావని.

సుభద్రమ్మగారు ఇంకేం మాట్లాడలేక నవ్వి ఊరుకుంది.

*





అవీ... ఇవీ



నామం పెట్టమంటే మా పిల్లి మామ్మ...
ముఖమంతా చేసింది. చూడు ఎలా తయారైందో...

అందుకే

<u>టీచర్ :</u> టింకూ ఎబిసిడిలు రాయి

<u>టింకూ:</u> అలాగే టీచర్.

<u>టీచర్ :</u> ఏంట్రా... పుస్తకం తెరిచిపెట్టుకున్నావ్. రాయమంటే చూసిరాయాలనా అర్థం. పుస్తకం ముయ్. చూడకుండా రాయి.

<u>టింకూ:</u> పుస్తకం మూసేశాడు.

<u>టీచర్ :</u> ఏంట్రా అక్షరాలిలా ఉన్నాయి. ఇంతకు ముందు బాగానే రాసేవాడిగా.

<u>టింకూ :</u> మీరే కదా టీచర్ చూడకుండా రాయాలని చెప్పారు. అందుకే కళ్లు రెండూ గట్టిగా మూసుకున్నాను. అస్సలు చూడలేదు. తెలుసా...

- హిమ

అలాగే ఉందా...

<u>తమ్ముడు:</u> అక్కా... నీ బీరువా చెత్తగా ఉంటే సర్దుదామని తెరిచాను. ఇది కనిపించింది. ఇంతకీ ఇదేంటక్కా.

<u>అక్క :</u> అది నేను చెన్నై నుంచి తెచ్చానురా. దాన్ని గాజుగానూ, బ్రాస్‌లెట్‌గానూ, జడకు పెట్టుకునే రబ్బర్‌బ్యాండ్ గానూ ఇంకా చాలా రకాలుగా ఉపయోగించుకోవచ్చు.

<u>తమ్ముడు :</u> అవునా... ఎంతబాగుందో....(దాన్నే తదేకంగా చూస్తున్నాడు). నాకస్సలు చూపించనే లేదెందుకని?

<u>అక్క :</u> చాల్లే... నాకు తెలీకుండా నా బీరువా తెరిచింది చాలక దబాయిస్తున్నావేంట్రా. అయినా ఏంటి దాన్నలా చూస్తూనే ఉన్నావ్. నీ కళ్లు దానిమీద పడ్డాయింటే ఇక నేను దానిపై ఆశవదులుకోవాల్సిందే. చూసింది చాల్లేగానీ ఇక దాన్నక్కడ పెట్టు.

<u>తమ్ముడు :</u> ఎప్పుడూ నన్నలా తిడతావెందుకే? కొద్దిసేపు చూసిపెట్టేస్తాగా.

<u>అక్క :</u> చదువుకోవడంలో నిమగ్నమైపోయింది.

కొద్దిసేపటి తర్వాత...

<u>తమ్ముడు:</u> అక్కా, ఈ గాజునొక్కసారి చూడు.

<u>అక్క :</u> ఎందుకురా (కోపంగా)

<u>తమ్ముడు:</u> అదికాదే.. ఈ గాజు నువ్వు చెన్నైనుంచి ఎలా తెచ్చావో... అలాగే ఉందా?

<u>అక్క :</u> కొంచెం పరీక్షగా చూస్తూ... అలాగే ఉంది ఏ...? ఎందుకలా అడుగుతున్నావ్.

<u>తమ్ముడు :</u> (లో గొంతుకతో) ఏం లేదు. ఇప్పుడే దానికతుక్కుని ఉన్న రాళ్లు, గంటలు ఊడిపోతే ఫెవీక్విక్‌తో అతికించానులే...

<u>అక్క :</u> ఆ...?!

- హిమ

ఫ్రెష్

ఓ ఎగ్జిబిషన్‌లో జపాన్ బ్రెయిన్ పదివేలు, అమెరికా బ్రెయిన్ పదివేలు, ఇండియా బ్రెయిన్ లక్ష రూపాయలు అని బోర్డు పెట్టారు.

<u>కస్టమర్ :</u> అదేంటి జపాన్, అమెరికా బ్రెయిన్‌ల రేటు పది వేలు ఉంది. ఇండియా బ్రెయిన్ లక్ష రూపాయలు ఉంది ఏంటి...

<u>యజమాని :</u> జపాన్, అమెరికా బ్రెయిన్‌లు పరిశోధనలు చేసి ఉన్నాయి. ఇండియా బ్రెయిన్ ఫ్రెష్ అందుకే....

-మధు

మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, ఫోన్ : 9849130141

హిప్నో కమలాకర్

మాది పేద కుటుంబం. మేం ముగ్గురం ఆడపిల్లలం. మా నాన్న తరపుచుట్టాలందరూ మమ్మల్ని వెలేసినట్లు చూస్తారు. అందుకే మేం బాగా చదువుకుంటున్నాం. బాగా అభివృద్ధి లోకి రావాలని ఆశపడుతున్నాం. డిగ్రీ పూర్తయిన తరువాత ఎంబిఏకోర్సు చేయాలనుకుంటున్నాం. బాగా డబ్బులు సంపాదించాలనీ, తద్వారా మా పేదరికాన్ని దూరంచేసుకోవాలనీ మా ఆలోచన. అయితే మా ఆలనాపాలనా చూసే మా మేనమామల ఆలోచన వేరుగా ఉంది. డిగ్రీ పూర్తయిన తరువాత బిఇడి చదవాలని వారంటున్నారు. ఈ రోజుల్లో టీచర్ ఉద్యోగాల్లో పెద్దగా ఏం సంపాదిస్తాం? అందుకనే మంచి వృత్తి విద్యా కోర్సులు చదవాలని మా ఆకాంక్ష. మా మావయ్యలు పరుగెత్తి పాలు తాగొద్దంటున్నారు. మా ఆలోచన సరైందేనా? సలహా ఇవ్వండి.

లక్ష్మి, ఖమ్మం

ఉన్నతమైన లక్ష్యాలను కలిగి ఉండడం మంచిదే. అయితే వాటిని సాధించే క్రమంలో స్వాలంబన చాలా ముఖ్యం. మీకున్న ఆర్థిక పరిస్థితులను మరువకండి. మీ మేనమామల సంరక్షణలో ఉన్నారు. వాళ్లు చెబుతున్నట్లు టీచర్ కోర్సు మంచిదే. మీరనుకున్నంత స్థాయిలో కాకపోయినా ప్రస్తుతం టీచర్లు బాగానే సంపాదిస్తున్నారు. అలాగే మీరనుకుంటున్నట్లు వృత్తి విద్యాకోర్సు చేసినంత మాత్రాన దండిగా డబ్బు సంపాదించే ఉద్యోగాలొ స్తాయన్న గ్యారెంటీ లేదు. జీవితంలో ఎదగడమన్నది ఒక స్వతంత్ర్య ఆలోచనగా ఉండాలి. మీ తరపు బంధువులెవరో మిమ్మలను న్యూనత పరిచారని మీరు బాధపడడం, గొప్ప వారు కావాలనుకోవడం సరికాదు. ఎవరో ఏదో అనుకుంటున్నారని మనం మరేదో భావించడం ఫాల్స్ ప్రెస్టేజ్. ఎవరికోసమో లేదా ఏదో ఒక వత్తిడి కారణంగానో ఆశయాలు పెట్టుకుంటారా? అలాంటి ఆకాంక్షలు డిప్రెషన్‌కు దారి తీసే ప్రమాదముంది.

ప్రస్తుతం మీ కాళ్ల మీద నిలబడడానికి ప్రయత్నించండి. మీ లక్ష్యాన్ని చంపుకోకండి. ఇతరులపై ఆధారపడకుండా స్వయం సామర్థ్యాన్ని సంపాదిం చుకోండి. అప్పడే మీ ఆశయాలన్నింటినీ సాధించ గల్గుతారు. తొందర పాటుతనంతో వ్యవహరించకండి. మీ పెద్దలను వ్యతిరేకించకండి. అలా చేస్తే మీ పరిస్థితి నడి సముద్రంలో నావలా మారిపోతుంది. అందుచేత అప్రమత్తంగా వ్యవహరించండి.

నేను డిగ్రీ ఫస్టియర్ చదువుతున్నాను. కొత్త వ్యక్తులతో మాట్లాడాలంటే నాకు గుండెదడ. మాటలు తడబడతాయి. దీని వల్ల నేను మానసికంగా బాధపడుతున్నాను. నత్తి వస్తోంది. ఈ సమస్య తగ్గాలంటే మంచి సలహా ఇవ్వగలరు.

శ్రీనివాస్, ఏలూరు

మాట్లాడడమనేది ఫిజికల్, ఇంటలెక్చువల్ ప్రక్రియకు సంబంధించింది. మన మనసులో అసంఖ్యాకమైన పదాలు నిక్షిప్తమై ఉంటాయి. మెదడులో పుట్టే ఆలోచనలకు అనుగుణంగా మనం వాటినుంచి పదాలనెంపిక చేసుకుంటాం. మాట్లాడమనే ప్రక్రియ దీని ద్వారానే రూపొందుతుంది. ఈ పదాలు నాడి వ్యవస్థద్వారా స్వర పేటికకు చేరతాయి. ఈ ప్రక్రియకు కండరాలు, నాడీ తంతువులు ప్రధానమైన పాత్రను పోషిస్తాయి. అందువల్లే మాట్లాడడానికీ, మానసిక పరిస్థితికీ మధ్య దగ్గర సంబంధముంది. దీని మూలంగా కోపంగా ఉన్నప్పుడు, భయం కలిగినప్పుడు, ఉద్రిక్తంగా ఉన్నప్పుడు ఆ ప్రభావం మాట్లాడే ప్రక్రియపై పడుతుంది. కొంతమందిలో ఈ ప్రభావస్థాయి ఎక్కువగా ఉంటుంది. మరికొందరు బాల్యదశలో భయాందోళనకు లోనైఉంటారు. ఇటువంటి వారిలో నత్తి చోటుచేసుకుంటుంది. నత్తి జబ్బు కాదు. వంశపారంపర్యంగా వచ్చేది కాదు. నత్తితో మాట్లాడే కుటుంబానికి చెందిన పిల్లలు అలానే మాట్లాడతారు. దీనికి కారణం పిల్లలు పెద్దలను అనుకరించడం. అందువల్లనే వారి మాటల్లో నత్తి చోటుచేసుకుంటుంది. చాలామంది నత్తి కారణంగా ఇతరులతో కలవడానికిష్టపడరు. ఆత్మన్యూనత పెరుగుతుంది. మీరు ఆందోళన చెందనవసరం లేదు. నత్తిని పూర్తిగా నయం చేయొచ్చు. మీ విషయంలో నత్తి స్థాయి ఏమిటో గుర్తించాలి. అప్పడే తగిన నివారణా పద్ధతులను సూచించగలం. మీరు కొన్ని పదాలను ఎట్టి పరిస్థితు లోనూ మాట్లాడలేకపోతున్నారా? దీన్ని సైకోథెరపీ ద్వారా నయం చేయవచ్చు. అలా కాక పదాల మధ్య ఆయా అక్షరాలొచ్చినప్పడు పలకడం ఇబ్బంది ఉందా? ఈ సమస్యను హిప్నోథెరపీ ద్వారా నయం చేయవచ్చు. మీరు దగ్గర్లో ఉన్న కౌన్సిలింగ్ సైకాలజిస్టును గానీ, సైకో థెరపిస్టును గానీ, హిప్నోథెరపిస్టును గానీ కలవండి.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్ళకు మానసికమైన సమ్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ **శ్రీ హిప్నోకమలాకర్** తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, స్టీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

విజ్ఞాన వీచిక

భూమిని తాకే గ్రహశకలాలకై వేట

ఎస్. వెంకట్రావు

ఈ నెల మూడో తేదీన భూమికి ఒక పెద్ద గండం తృటిలో తప్పిపోయిందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సుమారు అర్థ కిలోమీటరు వ్యాసార్థం గల ఒక గ్రహ శకలం సోమవారంనాడు భూమికి అతి సమీపంగా దూసుకువెళ్లింది. అదే గనుక భూమిని తాకి ఉంటే భూగోళం మీద ఒక పెద్ద ప్రళయమే సంభవించి ఉండేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ గ్రహ శకలం (ఆస్టరాయిడ్) భూమివైపు దూసుకొస్తున్నదని 2004 లోనే కనుగొన్నారు. అందుకే దీని పేరును '2004 ఎక్స్‌పి14' అని పెట్టారు. ఇది భూమివైపుగా దూసుకొచ్చి 4 లక్షల కిలోమీటర్ల దూరంనుండి భూమిని దాటుకుంటూ అంతరిక్షంలోకి వెళ్లిపోయింది. అదేమిటి 4 లక్షల కిలోమీటర్ల దూరంగా పోయిన దానివల్ల భూమికి ప్రమాదం ఎలా వస్తుంది అనుకోకండి. ఖగోళ లెక్కల్లో 4 లక్షల కిలోమీటర్లంటే చాలా దగ్గరే. ఎక్స్‌పి14 గ్రహ శకలాల్లాంటివి, అంతకంటే చిన్నవీ, పెద్దవీ అయిన గ్రహశకలాలూ, తోక చుక్కలూ నిత్యం భూమివైపుకు దూసుకొస్తూనే ఉంటాయి. వీటినుండి భూమికి ఎప్పుడైనా ప్రమాదం రావచ్చు. ఉదాహరణకు 1908 జూన్ 30 ఉదయం 7.17 నిమిషాలకు రష్యాలోని సైబీరియాలో తుంగుస్కా నది వద్ద ఒక పెద్ద గ్రహశకలం భూమికి పది కిలోమీటర్ల ఎత్తులో గాలిలోనే పేలిపోయింది. దీన్నుండి 10-15 అణుబాంబులకు సమానమైన శక్తి విడుదలైందని తర్వాత అంచనా కట్టారు. జన సంచారం లేని ప్రదేశంలో ఈ పేలుడు సంభవించింది కాబట్టి పెద్ద వినాశనం తప్పింది. అప్పటికీ దీని ప్రభావంవల్ల 2,150 చదరపు కిలోమీటర్ల పరిధిలోని 6 కోట్ల చెట్లు ధ్వంసమయ్యాయి.

అతివేగంగా దూసుకొచ్చే ఇటువంటి పెద్ద పెద్ద గ్రహశకలాలవల్ల భూమికి ఎప్పటికైనా ప్రమాదం ఏర్పడ్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గతంలో 50,000 సంవత్సరాల క్రితం సుమారు 30 నుండి 50 మీటర్ల వ్యాసంగల గ్రహశకలం అమెరికాలోని ఆరిజోనా రాష్ట్రంలోగల విన్‌స్లో వద్ద భూమిని తాకింది. దీని ఘాతం ఫలితంగా అక్కడ భూమి మీద 1200 మీటర్ల వ్యాసం, 200 మీటర్ల లోతుగల గొయ్యి (కేటర్) ఏర్పడింది. ఇప్పటివరకు భూమి మీద గ్రహశకలాల వల్ల ఏర్పడిన అటువంటి 120 గోతులను కనిపెట్టారు. అసలు భూమ్మీద డైనోసార్లు అనే రాకాసి బల్లుల జాతి అంతమైపోవడానికి ఇటువంటి ఒక గ్రహ శకలం తాకిడి వల్ల సంభవించిన భయంకరమైన పేలుడూ, దానివల్ల వచ్చిన వాతావరణ మార్పులూ కారణమని కొందరు ఇప్పటికీ వాదిస్తున్నారు. చరిత్ర పూర్వం జరిగిన ఈ ప్రమాదాల సంగతటుంచుదాం. ప్రస్తుత కాలంలో ఇటువంటి సంఘటనలు జరిగితే ఏమిటి? ఖగోళ లెక్కలనుబట్టి ఈ నెల 3న వచ్చిన గ్రహశకలం ఎక్స్‌పి14 భూమికి అతి చేరువగా వచ్చినట్లే. అదే గనుక భూమిని నిజంగా తాకితే పరిస్థితి ఏమిటి? భూమ్మీద ఏదో ఒక ప్రాంతంలో పెద్ద ప్రళయం సంభవించి ఉండేది. అందువల్ల అటువంటి ప్రళయాలు నివారించాలంటే భూమివైపుగా వస్తున్న గ్రహ శకలాలను ముందుగానే గుర్తించాలి. వాటి మార్గాన్ని కనుగొనాలి. ఒకవేళ అటువంటి పెద్ద గ్రహశకలం ఏదైనా భూమ్మీదకు వస్తున్నట్లు తెలితే దాన్ని భూమికి చేరకముందే దారి మళ్లించాలి లేదా పేల్చేయాలి. ఇలా చేయాలంటే ముందుగా భూమికి గ్రహశకలాలనుండి వస్తున్న ముప్పును కనిపెట్టాలి కదా!

ఇటువంటి ప్రమాదాలపై ఖగోళ శాస్త్రవేత్తలు చాలాకాలంగా హెచ్చరికలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కాని ఇటీవల అమెరికా ప్రభుత్వం ఈ ప్రమాదాన్ని గుర్తించినట్లుంది. అమెరికా అంతరిక్ష సంస్థ 'నాసా'కు కొన్ని నిధులు మంజూరు చేసి ప్రత్యేకంగా భూమివైపు దూసుకొస్తున్న గ్రహ శకలాల ఆచూకీ తెలుసుకో డానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభిం పజేసింది. కాలిఫోర్నియా లోని నాసా డీప్ స్పేస్ అబ్జర్వేటరీలో ఈ కార్యక్రమం కోసం 70 మీటర్ల రాడార్ ఒకదాన్ని నెలకొల్పారు. ఈ రాడార్‌తో చేసే పరిశోధనలు అనేక గ్రహశకలాలు, తోకచుక్కల ఆచూకీ తెలుసుకోవడమే కాకుండా వాటి పరిభ్రమణ మార్గాలను ఖచ్చితంగా అంచనా వేస్తాయి. దీనివల్ల భూమిని తాకడానికి అవకాశమున్న గ్రహశకలం ఏదో శాస్త్రవేత్తలు ముందుగానే అంచనా వేస్తారు. 'స్పేస్ గార్డ్ సర్వే' పేరుతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు ముందుగా ఒక కిలోమీటరు వ్యాసం గల గ్రహశకలాల ఆచూకీ కనిపెట్టారు. ఇటువంటి పెద్ద గ్రహ శకలాల్లో భూమిని తాకే అవకాశం ఉన్న శకలాలు (నియర్ ఎర్త్ ఆస్టరాయిడ్స్-ఎన్ఇఎ) 1100 మాత్రమే ఉన్నాయి. వీటిలో 75 శాతం శకలాల పరిభ్రమణ కక్ష్యలను శాస్త్రవేత్తలు తయారుచేశారు. వీటిలో ఒక్కటీ భూమిని తాకే అవకాశం లేదని తేలింది. అయితే వీటికంటే చిన్న గ్రహశకలాలు వేల సంఖ్యలో ఉంటాయి. వాటన్నిటి గురించి తెలుసుకోకపోతే అవే పెద్ద ప్రళయం సృష్టించగలవు. ఇప్పుడు స్పేస్‌గార్డ్ సర్వే కార్యక్రమంలో భాగంగా ఇటువంటి గ్రహశకలాల ఆనుపానులు కనిపెడుతున్నారు. ముఖ్యంగా 140 మీటర్ల వ్యాసార్థం వరకు గల గ్రహశకలాల ఆచూకీని రెండో దశలో కనిపెట్టాలని యోచిస్తున్నారు. ఇటువంటి గ్రహశకలాలు కొన్ని లక్షల సంఖ్యలో ఉంటాయి. వీటిలో దాదాపు లక్ష వరకు భూమిని తాకే అవకాశం ఉందని శాస్త్రవేత్తల అంచనా. ఇలా కనిపెడుతున్నప్పుడు తేలిన ఒక అంశం ఏమంటే 2102వ సంవత్సరం మే 4వ తేదీన 500 మీటర్ల వ్యాసం గల ఒక గ్రహశకలం భూమిని ఢీకొనే అవకాశం ఉంది. ఈ శకలానికి శాస్త్రవేత్తలు '2004విడి17' అని పేరు పెట్టారు. దీని గమనాన్ని వారు ఇప్పటినుంచే అనుసరిస్తూ ఉన్నారు. ఎప్పుడో 2102వ సంవత్సరం కదా అనుకోకండి. అంత ముందుగా కనిపెట్టినప్పుడే వాటివల్ల వచ్చే ప్రమాదాన్ని నివారించగలరు. పైగా ఖగోళ లెక్కల్లో ఈ కాలం కూడా చాలా తక్కువే. గ్రహశకలాలనుండి ఇప్పుడు కాకపోయినా ఎప్పుడైనా భూమికి ప్రమాదం ఉంటుందనేది ఖగోళ శాస్త్రవేత్తల నిశ్చితాభిప్రాయం. ఇటువంటి ప్రమాదం ఒకటి భూమికి వచ్చినట్లు, దాన్ని అమెరికన్ హీరోలు అడ్డుకున్నట్లు హాలీవుడ్ సినిమాలు వచ్చాయి. అయితే ఇప్పుడు చెప్పుకుంటున్నది సినిమా గురించి కాదు. నిజమైన ప్రమాదంగురించి. ఈ ప్రమాదాన్ని మాత్రం నిజ జీవితంలో హీరోలైన శాస్త్రవేత్తలే పరిష్కరించగలరు.

*

కొత్త పుస్తకాలు

వ్యక్తికీ సమాజానికీ మధ్య ఘర్షణ-చలనం



మనిషి కేంద్రంగా ఏర్పడిన సమాజం ఆ మనిషి మసలడానికి సాధ్యమైనంత సౌకర్యవంతంగా రూపుదిద్దుకోవాలి. కానీ మెజారిటీ సామాజిక వ్యవస్థలు అత్యధిక ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే విధంగా రూపొంది ఉన్నాయి. స్త్రీల విషయంలో మరింత దారుణమైన స్వభావాన్ని ఈ సమాజాలు కలిగి ఉంటాయి. చాన్నాళ్ళు అక్షరాస్యతకు నోచుకోకుండా కుటుంబాలలో సంసారం అనే చిక్కు సాలెగూళ్ళ మధ్యనే ఇరుక్కుపోయిన స్త్రీల పరిస్థితిలో క్రమంగా మార్పు వచ్చింది. అయినప్పటికీ స్త్రీల విషయంలో అనేక వివక్షతలు నేటికీ అనేక రూపాలలో కొనసాగుతున్నాయి. సాధారణ మధ్యతరగతి కుటుంబ నేపథ్యం నుండి సామాజిక చింతనతో పలు సమస్యల్ని కవిత్వీకరించిన తీరు ఈ 'చలనం' కవితా సంపుటిలో మనకు కనపడ్తుంది.

కవయిత్రి కొలిపాక శోభారాణి కవిత్వం నిండా వేదన, ఘర్షణ, నిరసనలే మనకి వినిపిస్తాయి. 'వడపోత' శీర్షికతో రాసిన పుస్తకం ముందుమాటలో రచయిత్రి " ఆవని మూడువైపులా నీళ్ళు ఆవరించుకొనివున్నట్లు బతుకు గురించి చెప్పుకోవటాన్కి దుఃఖాలు సంఘర్షణలే ఎక్కువగా నన్ను చుట్టుముట్టాయి" అని అంటారు. ఈ నేపథ్యంతో ఎటువంటి కవిత్వం వస్తుందో ఎవరైనా సులువుగానే ఊహించుకోవచ్చు. నిజానికి కొంత మంది మహిళలు తమ మీద సమాజం పగపట్టినట్టుగా ఉందేంటి అని అనుకుంటున్నారంటే అది అతిశయోక్తిగా అనిపించదు. అలాంటి స్త్రీల గురించి రాస్తూ "మొలకయి మొలిచింది మొదలు/స్కానింగ్ పేరిట ఆడా, మగా/నిర్ధారణ/ ఆడ అని తెలిస్తే వదిలించుకోడానికి/శతథా ప్రయత్నం/పుట్టినప్పట్నించీ బరువే/అమెకన్నీ కరువే (ద్వితీయ పౌరసత్వం)" అని అంటుంది.

స్త్రీల అణిచివేతకు సంబంధించి మరో కవితలో "విధేయాన్ని తరతరాలుగా/మోస్తూ మోస్తూ/ఘనీభవించి/అలసి సొలసిన/ ఓ కన్నీటి చుక్క" అని స్త్రీ పరిస్థితిని వర్ణిస్తుంది. మరో కవితలో "మాటాడకుంటే/తెలివిలేని తెలువనితనమని/మాట్లాడబోతే/మాటల్తో బోల్తాకొటిస్తారంటారు/చూసీ చూడనట్లుపోతే/సమయాసమయాలు చూసి మెదులుతుందంటారు/ముందుకు పోదామన్న ప్రతీసారీ/కాళ్ళు వెనక్కులాగే ప్రయత్నం (గాయమైన బాల్యం)" అంటూ స్త్రీ విషయంలో అడుగడుగునా ఆంక్షలు పెట్టడాన్ని నిరసిస్తారు.

కవితలన్నీ సీరియస్‌నెస్‌తో కూడుకున్నవే అయినా సరళమైన కవితానిర్మాణంతో అందమైన ప్రతీకలతో పాఠకుడిని అనుభూతికి లోను చేస్తాయి. "సూర్యుడు గోడమీది/చెక్కిన గాజుపెంకులో/ముఖాన్ని చూసుకుని/నొసటికి చేరి తళుక్కుమంటూ/మరునిపోయాడు (ఆవిష్కరణ)" లాంటి అందమైన కవితాపంక్తులు పాఠకుడికి సంతోషాన్ని కలిగిస్తాయి.

ఒక ప్రక్క స్త్రీలు మెరుగైన స్థితిని పొందగలుగుతున్నారు అని సంతోషించేలోగానే మరోప్రక్క స్త్రీలను అవమానపరిచే అనేక విషయాలను మనం చూస్తుంటాం. ప్రధానంగా మార్కెట్ వ్యవస్థలో వస్తువులను అమ్ముకోవడానికి స్త్రీల వ్యక్తిత్వాలను భంగపరిచే విధంగా మోడల్స్‌గా ఉపయోగించడం మనం నిత్యం ప్రకటనలలో చూస్తుంటాం. వాటిని తీవ్రంగా నిరసిస్తూ "లో దుస్తుల లేబుల్లపై/అండర్‌వేర్లనుంచి/షేవింగ్ కిట్లవరకు/అందంగా కన్పించే ఆడదాని/బొమ్మవుంటే చాలు/సంబంధంలేని వస్తువులు సైతం/ఎంచక్కా అమ్ముడుపోతాయి" అని వ్యంగ్యంగా కవిత్వీకరిస్తారు. అదే కవితలో ఒకచోట పురుషుల లైంగిక సామర్థ్యం పెంచే వయాగ్రాలాంటి మందులను ప్రస్తావిస్తూ "వయస్సు ముందుకెళ్ళుతుంటే/మనం వెనక్కి నడవడం/వెలసిన రంగులను/ఇగిరిన సారాన్ని/వెనక్కి తెచ్చే వెర్రిప్రయత్నాలు/పడగ్గదులను ముంచెత్తే/వయాగ్రా, రెయిజ్, ఓజోమెన్‌లు"(నో మోర్ టియర్స్) అని ఒక వాస్తవాన్ని కవిత్వంద్వారా ఆవిష్కరించడానికి ప్రయత్నం చేస్తారు.

ప్రపంచ పరిణామాల పట్ల తన అభిప్రాయాలను కవిత్వీకరించారు. ముఖ్యంగా అమెరికా అమానుష ప్రవర్తనను తీవ్రంగా నిరసిస్తూ "పట్టుబడ్డ సైనికులను/పిల్లలను స్త్రీలను/ఊచకోతకోస్తూ/వినోదిస్తూ వీక్షిస్తుంది/అంతర్జాతీయ ఉగ్రవాది అమెరికా" (ఆనవాలు) అంటారు. అలాగే మనుషుల మధ్య ఆత్మీయ సంబంధాల స్థానంలో కృత్రిమ సంబంధాలు ఏర్పడడాన్ని ఎద్దేవ చేస్తూ "పొద్దుపొడిచిన దగ్గర్నుండీ/తడిలేని పొడిపొడి పలుకుల సెల్‌ఫోన్లు/ప్రేమలు, ఆప్యాయతలు/బీరువాలో పదిలంచేసుకుని/రోబోట్‌లా సంపాదనకై రోడ్డెక్కుతాం" (తడి) అంటారు. జీవితం పట్ల, తోటి మనుషుల పట్ల గాఢానురక్తి ఈ కవిత్వంలో కనపడుతుంది. 47 కవితల ఈ కవితా సంపుటి సమాజం పట్ల ఓ కవయిత్రి సీరియస్ స్పందన. కవిత్వ పాఠకులు తప్పక చదవాల్సిన ఓ మంచి పుస్తకం-చలనం.

- వొరప్రసాద్

చలనం కవితా సంపుటి రచయిత: కొలిపాక శోభారాణి
పేజీలు: 120, వెల: రూ: 50/-
పుస్తకాలు దొరుకుచోటు: కొలిపాక శోభారాణి, 3-3-132, పోస్టాఫీసు వీధి, సిరిసిల్ల-505 301, కరీంనగర్ జిల్లా మరియు అన్ని ప్రముఖ పుస్తకాల షాపుల్లో

చెమ్మస్

గని కవిత్వం

వెల : 30/-

పేజీలు : 81

ప్రతులకు : స్నేహ సాహితి సృజనాత్మక సాహిత్య, సాంస్కృతిక సంఘం గోదావరిఖని- 505 209



ఎన్నికల చెణుకులు

రావి రంగారావు

వెల : 20/-,

పేజీలు : 40

ప్రతులకు : నర్రా ప్రభావతి, ఎం.ఎ.బిఇడి 4-290, గొడుగుపేట, మచిలీపట్నం - 521 001



మిర్చి బజ్జీ

కావలసిన పదార్థాలు

శనగపిండి - రెండుకప్పులు
బియ్యంపిండి - అరకప్పు
150 గ్రాములు - పచ్చి మిరపకాయలు (పెద్దవి)
వాము - ఒకస్పూన్
చింతపండు - నిమ్మకాయంత ముద్ద
నువ్వులు - అరకప్పు
ఉప్పు - తగినంత
నిమ్మకాయలు - ఒకచెక్క
ఉల్లిపాయ తరుగు - ఒక కప్పు
నూనె - తగినంత
పసుపు - చిటికెడు
సోడా - చిటికెడు

తయారు చేసే పద్ధతి

ముందుగా పచ్చిమిరపకాయలను మధ్యకు చీరాలి. గింజలు తీసేసి నీళ్లలో వేయాలి. రెండు నిముషాలు మరిగించాలి. తర్వాత మిర్చీలను నీటినుంచి తీసేయాలి. నువ్వులను దోరగా వేయించాలి. పొడి చేసుకోవాలి. వామును పొడిచేసి ఉప్పు చింతపండు, నువ్వుల పొడిని చేర్చి ముద్దగా చేసుకోవాలి. ఇందాక వేడినీళ్లలో మరిగించిన మిర్చీలలో ముద్దగా చేసుకున్న మిశ్రమాన్ని కొంచెం కొంచెం పెట్టాలి. తరువాత ఓ గిన్నెలో శనగపిండి, ఉప్పు, సోడా, పసుపు వేసి తగినంత నీటిని తీసుకుని బజ్జీలపిండిలా కలుపుకోవాలి. స్టౌమీద ఒక బాండీపెట్టి నూనెపోయాలి. అది కాగిన తర్వాత ఒక్కొక్క మిర్చీని కలిపిఉంచిన పిండిలో ముంచి, నూనెలో వేయాలి. ఎర్రగా వేగిన తర్వాత తీసివేయాలి. వీటిని ఉల్లి తరుగులో నిమ్మరసం పిండుకుని తినాలి. రుచిగా ఉంటాయి.

రుచి

తీపి పూరీలు

కావలసిన పదార్థాలు

మైదా - రెండుకప్పులు
బొంబాయిరవ్వ - అరకప్పు
పంచదార - రెండుకప్పులు
పాలు - అరకప్పు
నెయ్యి - అరకప్పు
యాలకుల పొడి - అరస్పూన్
ఉప్పు - పావుస్పూన్
నూనె - తగినంత

తయారు చేసే పద్ధతి

ముందుగా ఓ బేసిన్‌లోకి మైదా పిండిని, బొంబాయి రవ్వను తీసుకోవాలి. దీనిలో కరిగించిన నెయ్యి వేయాలి. తగినంత ఉప్పు వేసి, పాలుపోయాలి. అవసరమను కుంటే నీరు చల్లుతూ పూరీ పిండిలా కలిపాలి. మూతపెట్టి అరగంటసేపుంచాలి. ఒక గిన్నెలో పంచదార పాకం పట్టాలి. దానిలో యాలకుల పొడిని కలపాలి. ఇందాక కలిపిన పూరీ పిండిని పూరీల్లా చేసి నూనెలో వేయించాలి. ఆ తరువాత వీటిని పంచదార పాకంలో వేసి తీయాలి.

- జ్యోతి

నిజాయితీ



కె.అంజన

“అమ్మా! వస్తున్నావా? నేను నీ కోసం ఎదురుచూస్తున్నాను. ఇవాళ ఆదివారం కదా. నువ్వు నాకు చక్కటి కథ చెప్పాలి. గుర్తుందిగా...” తల్లి భ్రమరనుద్దేశించి గారాంగా అన్నాడు చిన్నూ.

“గుర్తుంది నాన్నా. అందుకే పనులన్నీ చకచకా చేస్తున్నాను. లేకపోతే నువ్వు వూరుకుంటావా!” కడిగిన గిన్నెలు బోర్లించి చేతులు తుడుచుకుంటూ అంది భ్రమర. ఇంక చిన్నూ సంతోషం అంతా ఇంతా కాదు. ఎందుకంటే అమ్మ తన పక్కనే పడుకుని చక్కగా వర్ణించి కథలు చెప్తుంటే వినడమంటే వాడికి అంత ఇష్టం మరి.

మంచంలో బాగా పక్కకు జరిగి “రామ్మా! ఇవాళ ఏ కథ చెప్తావు? అయినా నువ్వు ఏం చెప్పినా ఇంకా ఇంకా వినబుద్ధవుతుందిలే. ఆలస్యం చెయ్యకుండా మొదలుపెట్టమ్మా. మళ్లీ నాన్న వస్తే ఏదో ఒక పని చెయ్యడం కోసం వెళ్లిపోతావు. కథ మధ్యలో ఆగిపోతుంది. అలా సగం కథ వినడమంటే నాకు అస్సలు ఇష్టం వుండదమ్మా. త్వరగా చెప్పవూ....” భ్రమర గడ్డం పట్టుకుని బతిమాలాడు చిన్నూ.

చిన్నూని మురిపెంగా చూసుకుంటూ... భ్రమర మొదలెట్టింది. “ఇది చాలా పాత కథ. రంగమ్మ, సీతయ్య భార్యాభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు....” చెప్తుండగానే చిన్నూ మధ్యలో కలుగచేసుకుని “అమ్మా! నీకెన్నిసార్లు చెప్పాను? కథ పేరు చెప్పకుండా మొదలెట్టొద్దని? ఇప్పటికైనా పేరు చెప్తావా?” అన్నాడు బుంగమూతి పెడుతూ.

“మర్చేపోయాను చిన్నూ. ఇవాల్టి మన కథ పేరు ‘నిజాయితీ’. రంగమ్మ, సీతయ్యకు తమ పిల్లలను బాగా చదివించాలని కోరిక. వారికి ఆస్తిపాస్తులేం ఇవ్వకపోయినా మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని ఆశ. అందుకే చక్కటి బడిలో చేర్పించారు. తనకు చదువు లేకపోయినా వారికి మంచి బుద్ధులు నేర్పేది రంగమ్మ.

ఓరోజు సాయంత్రం పిల్లలు వసారాలో కూర్చుని చదువుకుంటున్నారు. రంగమ్మ వంట చేస్తోంది. సీతయ్య చావిట్లో గేదెల దగ్గర బాగుచేస్తున్నాడు. ఇంతలో ముగ్గురు వ్యక్తులు వారి ఇంటి ముందుకొచ్చి “ఎవరమ్మా లోపల?” అనడిగారు.

చావిట్లోంచి సీతయ్య బయటికొచ్చి “ఎవరు కావాలండీ...” అన్నాడు.

“మేము చాలా దూరం నుంచి వస్తున్నాం. రామాపురం వెళ్లాలి. అక్కడికి వెళ్లాలంటే.... మధ్యలో అడవి దాటాలి. ఇప్పటికే సూర్యాస్తమయం అయ్యింది. ఈ రాత్రికి మీరు మాకు ఆతిథ్యం ఇవ్వగలరా?!” అనడిగారు.

అంతగా ఆస్తిపాస్తులేం లేకపోయినా చెయ్యిచాచి అడిగిన వారికి సాయం చెయ్యడానికి ఏమాత్రం వెనుకాడే మనస్తత్వంకాదు సీతయ్యది. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వారిని సాదరంగా లోనికి ఆహ్వానించాడు. కానీ వాళ్లు ముగ్గురూ ఒకరి మొహాలు ఒకరు చూసుకుని ‘అయ్యా! మీ దయాగుణానికి ధన్యవాదాలు. సంపద, నిజాయితీ, విజయం మా పేర్లు. మేం ముగ్గురం కలిసి లోపలికి రావడం కుదరదు. మాలో ఒక్కరు మాత్రమే మీ ఇంట ఆతిథ్యం స్వీకరిస్తారు. మరి మీరు ఎవరిని ఆహ్వానిస్తారో చెప్పండి” అన్నారు.

సీతయ్య లోపలికి వెళ్లి విషయం చెప్పి “ఏమేవ్! విజయాన్ని రమ్మందామా?” అన్నాడు. ఆ గదిలోనే వున్న సీతయ్య తల్లి ఇదంతా విని “డబ్బు లేని విజయమెందుకు? సంపదను రమ్మందాం” అంది.

కానీ కోడలు మాత్రం “అలా కాదండీ. నిజాయితీని రమ్మందాం. పిల్లలకు మంచి బుద్ధులు నేర్పి వృద్ధిలోకి తేవచ్చు” అని సూచించింది. చివరికి అంతా సరేనన్నారు. రంగమ్మ బయటకు వెళ్లి నిజాయితీని లోనికి ఆహ్వానించింది. ఆశ్చర్యంగా అతని వెంటే విజయం, సంపద కూడా లోనికి వచ్చేశారు.

అందుకు దంపతులిద్దరూ ఎంతో సంతోషించారు. ముగ్గురికీ ఆతిథ్యం ఇచ్చి పంపారు” అంటూ కథను పూర్తి చేసింది భ్రమర. తర్వాత చిన్నూవైపు తిరిగి... “నాన్నా! ఈ కథలో నీకు ఏమర్థమైంది?” అనడిగింది. చిన్నూ చాలాసేపు ఆలోచించి “పాపం వాళ్లు ముగ్గురూ ఇబ్బందిలో వున్నారు కదా. వాళ్లకి చక్కగా అన్నం పెట్టడం బావుందమ్మా. మనం కూడా అలాగే చెయ్యాలి” అన్నాడు చిన్నూ కళ్లు తిప్పుతూ.

భ్రమర నవ్వుతూ.... “నిజమే. కానీ మరో ముఖ్యమైన విషయం కూడా వుంది నాన్నా. అదేంటంటే... మనం నిజాయితీగా వుంటే డబ్బు, విజయం మన వెంటే వస్తాయి. ఉంటాయి. అది లేకపోతే వీటిలో ఏ ఒక్కటీ మనకు నిలవదు. తెలిసిందా” అంటూ చిన్నూ నుదుటి మీద ముద్దు పెట్టింది. వాడు అవునన్నట్టు తలూపి అంత మంచి కథ చెప్పినందుకు భ్రమరకు థ్యాంక్స్ చెప్పి నిద్రలోకి జారుకున్నాడు.